www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి YADADRI BHUVANAGIRI | సంపుటి: 2 VOLUME : 2 | సంచిక: 4 ISSUE : 4 | ఆదివారం, 24 మే, 2026 SUNDAY, MAY 24, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు: 8 PAGES : 8 | వెల: 5-00 RS : 5-00 |
|---|---|---|---|---|---|---|

## సొంత భూములకే హిల్ట్

- దరఖాస్తుతో పాటు 10% ఫీజు.. మిగతాది 2 వాయిదాల్లో చెల్లించాలి
- దానికి మొత్తం గడువు 3 నెలలు
- 21 పారిశ్రామిక పార్కులు, స్టాండ్ అలోన్ భూములకు హిల్ట్ వర్తింపు
- ప్రభుత్వ రంగ సంస్థలకు నో చాన్స్
- జూన్ 30లోపు దరఖాస్తు చేసుకుంటే రిజిస్ట్రేషన్ విలువ పెరిగినా మినహాయింపు

2 లో..

# గుడిసెలు లేని ఆదర్శ రాష్ట్రంగా

- రెండో విడతలో రెండున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు
- ప్రతి నియోజకవర్గానికి 2వేల చొప్పున మంజూరు
- పాత ఇందిరమ్మ ఇండ్ల పూర్తికి నిధులు కేటాయింపు
- జూన్ 1న కొఠారి గ్రామంలో ఆదివాసీల ఇందిరమ్మ కాలనీ ప్రారంభం
- వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాలకు రూ.1,000 కోట్లు
- తొలుత రూ.300 కోట్ల కేటాయింపునకు తీర్మానం
- జూనియర్ కాలేజీల్లో మహద్యాహ్న భోజనం
- గంగాధర కాలేజీలో పోస్టుల భర్తీకి ఆమోదం
- కేసముద్రం ఫైర్‌స్టేషన్‌కు 18 పోస్టుల మంజూరు
- రాష్ట్ర కేబినెట్ కీలక నిర్ణయం
- కేబినేట్ నిర్ణయాలను వివరించిన మంత్రి పొంగులేటి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య) మే24: రాష్ట్రంలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మొత్తం 2 లక్షల 50 వేల మంది పేద కుటుంబాల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రతి నియోజకవర్గానికి 2వేల చొప్పున ఇళ్లను మంజూరు చేయాలని నిర్ణయించింది. కేబినెట్ వివరాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ కుమార్‌లు మీడియాకు వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించి గోడలు, శ్లాబు దశలో నిలిచిపోయిన వాటిని కూడా పూర్తి చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. పునాదులు పూర్తయి గోడలు, శ్లాబు పడని ఇళ్లకు రూ.3 లక్షలు, గోడలు పూర్తయి శ్లాబు నిలిచిపోయిన ఇళ్లకు రూ.2 లక్షలు చొప్పున అందిస్తాం. అసంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పూర్తి చేసేందుకు నియోజకవర్గానికి 500 ఇళ్లకు చొప్పున నిధులు కేటాయిస్తూ క్యాబినెట్ తీర్మానించింది. తొలి విడతలో నిర్మాణం ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్లలో జూన్ రెండు నాటికి దాదాపు లక్ష ఇళ్ల గృహ ప్రవేశాలు జరుగుతాయి. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం కొఠారి గ్రామంలో కొలాం ఆదివాసీలకు ప్రభుత్వం కట్టించిన 28 ఇందిరమ్మ ఇళ్లను మిగతా 2లో..

# తెలంగాణ




## ఐదేళ్లలో ఐదు లక్షల ఉద్యోగాలు

- 2.4 లక్షల కోట్ల పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యం..
- లైఫ్ సైన్సెస్, ఫార్మా, మెడికల్ రంగాల్లో పెట్టుబడుల ఆకర్షణ
- క్యూర్ పరిధిలోని 24 నియోజకవర్గాల్లో ఎల్‌పీజీ వర్గాలకు లక్ష గృహాలు
- మార్క్‌ఫెడ్‌లో డీసీఎంఎస్‌లు, హాకాలో టీజీఆర్ఐసీ విలీనం
- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ.587 కోట్లు మంజూరు
- రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో నిర్ణయాలు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే 23: వచ్చే ఐదేళ్లలో రాష్ట్రంలో కొత్తగా ఐదు లక్షల ఉద్యోగాలు సృష్టించాలని ప్రభుత్వం నిర్ణయించింది. లైఫ్ సైన్సెస్, ఫార్మా, బయోటెక్, మెడికల్ ఇన్నోవేషన్ వంటి రంగాల్లో రూ.2.4 లక్షల కోట్ల (25 బిలియన్ డాలర్లు) పెట్టుబడులను ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడత కింద 2.50 లక్షల ఇళ్లను మంజూరు చేయాలని నిర్ణయించింది. రాష్ట్ర క్యాబినెట్ సమావేశం శనివారం సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరిగింది. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించి, నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశ నిర్ణయాలను మంత్రులు వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు. 2030 నాటికి తెలంగాణను ప్రపంచంలోని టాప్ 5 లైఫ్ సైన్సెస్ హబ్‌లలో ఒకటిగా నిలబెట్టాలన్నది రాష్ట్ర ప్రభుత్వ సంకల్పమని మంత్రి చెప్పారు. అందులో భాగంగానే 'నెక్స్ట్ జనరేషన్ లైఫ్ సైన్సెస్ పాలసీ–2026–30'కి మంత్రివర్గం ఆమోదం తెలిపిందని వెల్లడించారు. దావోస్‌లో ఈ పాలసీని లాంఛనంగా ఆవిష్కరించినట్లు గుర్తుచేశారు. ఈ పాలసీ ద్వారా వచ్చే ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగాలతో పాటు రూ.2.4 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. మిగతా 2లో..



భద్రత, వాణిజ్య, సాంకేతిక రంగాల్లో

## సహకారం

- అమెరికాకు భారత్ కీలక భాగస్వామి
- ప్రధాని మోడీతో అమెరికా విదేశాంగ మంత్రి మార్క్ రూబియో చర్చలు
- గంటకు పైగా భేటీ

న్యూఢిల్లీ, మే24: భద్రత, వాణిజ్యం, సాంకేతిక రంగాలలో అమెరికా'భారత్ సహకారాన్ని మరింతగా పెంపొందించే మార్గాలపై ప్రధాని మోదీతో చర్చించినట్లు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో పేర్కొన్నారు. తమ దేశానికి భారత్ ఓ కీలక భాగస్వామి అన్నారు. అమెరికా' భారత్ మధ్య వాణిజ్య సంబంధాలు మరింత బలపడుతున్నాయని.. భారతీయ మిగతా 2లో..




## టీజీ పాలీసెట్‌లో బాలికలదే పైచేయి

2 లో..

- బాలుర ఉత్తీర్ణత 79.92%, బాలికల ఉత్తీర్ణత 86.38%
- మొత్తం 81,307 మంది పాస్
- 27 నుంచి కౌన్సెలింగ్ ప్రారంభం
- జూన్ 9 నుంచి తరగతులు ప్రారంభం
- మొత్తం 82.94% ఉత్తీర్ణత నమోదు
- వరంగల్‌కు చెందిన నామాల లోకేశ్ స్టేట్ ఫస్ట్ ర్యాంక్





## యాదాద్రిలో వేద పాఠశాల

2 లో..

- కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతితో కలిసి భూమిపూజ చేసిన ముఖ్యమంత్రి రేవంత్
- మరో నాలుగు అభివృద్ధి పథకాలకు శంకుస్థాపన



## న్యాయవాది దారుణ హత్య

- వేగంగా దూసుకొచ్చి కారుతో ఢీకొట్టి.. ఈడ్చుకెళ్లిన దుండుగులు
- తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చేరిక
- చికిత్స పొందుతూ కనుమూత
- కారు నంబర్ ఆధారంగా పోలీసుల దర్యాప్తు
- హైదరాబాద్ మాసాబ్ ట్యాంక్ వద్ద ఘటన

2 లో..




## యువత ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదగాలి

- దేశవ్యాప్తంగా రోజ్‌గార్ మేళాలో 51వేల మందికి ఉద్యోగాలు
- ఇప్పటివరకు 12.5 లక్షల మందికి ఉద్యోగావకాశాలు
- 19వ రోజ్‌గార్ మేళాలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

2 లో..

### ఫ్యూచర్ సిటీపై హరీశ్ వ్యాఖ్యలు

## బాధ్యతారాహిత్యం

- హరీశ్‌రావువి పగటి కలలు.. అధికారంలోకి రావడం కల్ల
- అభివృద్ధిని అడ్డుకోవడమే బీఆరఎస్ లక్ష్యమా?
- హరీశ్‌రావు వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్ ప్రతినిధి, (వార్త వేదిక సూర్య)-మే24: ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని బీఆరఎస్ నేత హరీశ్‌రావు బాధ్యతా రాహిత్యంగా మాట్లాడుతున్నారని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. ఇది బ్లాక్ మెయిల్ రాజకీయమని మండిపడ్డారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలా? వద్దా? ఆయన చెప్పాలన్నారు. 'ఇలా చేస్తే పెట్టుబడులు రావు. పక్క రాష్ట్రాలకు వెళ్తాయి. ఫ్యూచర్ సిటీలో కాలుష్యకారక పరిశ్రమలు ఉండవు. దాన్ని రద్దు చేస్తామనడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని బీఆరఎస్ అడ్డుకుంటోందని మంత్రి ఆరోపించారు. ఆ పార్టీ బ్లాక్‌మెయిలింగ్ రాజకీయాలకు యత్నిస్తోందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచే బీఆరఎస్ నేతలు విమర్శలే ప్రధాన అంశంగా ముందు కెళ్తున్నారని తెలిపారు. జంట నగరాలకు సంబంధించిన మెట్రోను విస్తరించాలనుకుంటే అడ్డుకుంటున్నారని బీఆరఎస్ పార్టీ నేతలపై మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆరఎస్ నేతలు చీప్ పాలిటిక్స్.. బ్లాక్ మెయిల్ పాలిటిక్స్ చేయొద్దని అన్నారు. శనివారం విడియాతో మాట్లాడుతూ.. ఎక్కడ అభివృద్ధి చేస్తే అక్కడ అపుతామంటే ఎలా అని ప్రశ్నించారు. ప్రజలు కోరుకున్నది తప్పకుండా చేసి తీరుతామన్నారు. వేలాది కోట్లు పెడతామని మల్టీ నేషనల్ కంపెనీలు వస్తున్నాయని.. ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామంటే పెట్టుబడిదారులు భయపడరా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్ తెచ్చిన మెట్రోనే ముందుకు సాగిందని మంత్రి తెలిపారు. తాము ఎన్ని కిలోమీటర్లు తెచ్చామో అన్ని కిలోమీటర్లు మాత్రమే మెట్రో మిగతా 2లో..





## మరోసారి పెట్రో ధరల పెంపు

- పెట్రోల్‌పై 87 పైసలు, డీజిల్‌పై 91పైసల చొప్పున వాయింపు
- సీఎన్‌జీపై తాజాగా రూ.1 వడ్డన
- గల్ఫ్ యుద్ధం ప్రభావంతో పెరిగిన ముడిచమురు ధర

2 లో..

సంపుటి: 2 సంచిక: 4 వార్త వేదిక సూర్య ఆదివారం, 24 మే, 2026

## భద్రత, వాణిజ్య, సాంకేతిక రంగాల్లో సహకారం

(మొదటి పేజీ తరువాయి)

కంపెనీలు తమ దేశంలో 20 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టాయని తెలిపారు. నాలుగు రోజుల పర్యటన నిమిత్తం భారత్‌కు చేరుకున్న మార్కో రూబియో ప్రధాని మోదీతో సమావేశమయ్యారు. వైట్‌హౌస్‌ను సందర్శించాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తరపున ఆయన మోదీని ఆహ్వానించారు. సేవాతీర్థ్ లో దాదా పు గంటకు పైగా ప్రధానితో భేటీ అనంతరం ఆయన విడియాతో మాట్లాడారు. భారత్‌కు ముడి చమురు సరఫరా చేయడానికి తమ దేశం సిద్ధంగా ఉందన్నారు. అదే సమయంలో ప్రపంచ ఇంధన మార్కెట్‌ను తన ఆధీనంలోకి తీసుకోవడానికి ఇరాన్ చేస్తున్న ప్రయ త్నాలను తాము ఎప్పటికీ అంగీకరించబోమన్నారు. ప్రధాని మోదీ కి, ట్రంప్‌నకు మధ్య మంచి స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని రూబియో అన్నారు. వారిద్దరూ కేవలం తాత్కాలిక ప్రయోజనాల గురించే కాకుండా దీర్ఘకాలిక ప్రయోజనాలపైనా దృష్టిపెడతారని పేర్కొన్నారు. ఈ క్రమంలో దేశంలో మండుతున్న ఎండల గురించి మాట్లాడుతూ.. వేడిగా ఉన్నందున తన ప్రసంగాన్ని క్లుప్తంగా ముగించాలనుకుంటున్నానంటూ చమత్కరించారు. అమెరికా విదేశాంగ మంత్రి రూబియోతో భేటీపై ప్రధాని మోదీ స్పందించారు. భారత్‘అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యం పురోగతితోపాటు ప్రాంతీయ, అంతర్జాతీయ శాంతి భద్రతలు తదితర అంశాలపై చర్చలు జరిపామన్నారు. భవిష్యత్తులో ఇరుదేశాల మధ్య బంధం మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచ శ్రేయస్సు కోసం అమెరికాతో కలిసి పని చేస్తామన్నారు. ఇరాన్‌తో నెలకొన్న ఉద్రిక్తతలను పరిష్కరించుకోవడానికి శాంతియుత చర్చలు జరపాలని ఈ సందర్భంగా ప్రధాని సూచించారు.

## ఫ్యూచటర్ సిటీపై హరీశ్ బాధ్యతారాహిత్యం

(మొదటి పేజీ తరువాయి)

వచ్చిందని చెప్పారు. మెట్రోను విస్తరిద్దామంటే అడ్డుకుంటున్నా రని మం డిపడ్డారు. పెరిగిన జనాభాకి అనుగుణంగా మెట్రో విస్త రించకూడదా అని ప్రశ్నించారు. అధికారంలోకి వస్తామని మాజీ మంత్రి హరీశ్‌రావు పగటి కలలు కంటున్నారని విమర్శించారు. అసెంబ్లీ, పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆరఎస్ ఓడిపో యిందని.. అయి నా ఆ పార్టీ నేతల బుద్ధి మారడం లేదని వ్యా ఖ్యానించారు. నగరాన్ని విస్తరించాలని ప్రభుత్వం భావిస్తోందని మంత్రి తెలిపారు. ప్రజల అవసరాలను తీర్చడానికి ప్రణాళికలు రూపొందించామన్నారు. ఇతర నగరాల అభివృద్ధిపై అధ్యయనం చేశామన్నారు. రాబో యే తరాలకు ఉపయోగపడే కార్యాచరణ చేప ట్టాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడానికే బీఆరఎస్ ప్రయత్నం చేస్తోందని దుయ్యబ ట్టారు. కాంగ్రెస్ ప్రభు త్వం చేస్తున్న అభివృద్ధిని అడ్డుకోవాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని మంత్రి ఆరోపించారు. ఓటమితో ఎదురైన నిరాశ నుంచి ఇప్పటికీ బయటకి రాలేకపోతున్నారన్నారు. బుల్లెట్ ట్రైన్ తెస్తామంటే.. ఎందుకని బీఆరఎస్ నేతలు అడ్డుపడుతు న్నారని ఫైర్ అయ్యారు. తెలం గాణ యువతకు మంచి భవిష్యత్తు ఇవ్వొద్దా అని అన్నారు. స్వార్థ రాజకీయాలే తమకి ముఖ్యమని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారని మంత్రి విరుచుకుపట్టారు.

## యువత ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదగాలి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే23:

దేశవ్యాప్తంగా 47 ప్రాంతాల్లో జరిగిన రోజ్‌గార్ మేళాలో 51 వేల మందికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. యువత స్వయం సమృద్ధి సాధించి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. శనివారం నాడు బోయిగూడలోని రైల్ కళారంగ్‌లో జరిగిన 19వ రోజ్‌గార్ మేళాలో కేంద్ర మంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈరోజు 220 మంది కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్నారన్నారు. 2022లో దీపావళి రోజున మొదలైన రోజ్‌గార్ మేళా ద్వారా ఇప్పటివరకు 12.5 లక్షల మం దికి ఉద్యోగాలు కల్పించామని వెల్లడించారు. ఇది కేవలం ఉద్యో గాల కార్యక్రమం కాదని, యువత భవిష్యత్తు కోసం మోదీ ప్రభు త్వం తీసుకొచ్చిన పెద్ద మిషన్ అని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ ఉద్యో గాలతో పాటు ప్రైవేట్ కంపెనీల్లో కూడా కోట్ల సంఖ్యలో ఉద్యోగాలు వస్తున్నాయని అన్నారు. స్టార్టప్స్, యనికార్న్ వల్ల యువత ఉద్యో గాలు అడిగే స్థాయి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి వచ్చిందని కేంద్రమంత్రి అన్నారు. రోడ్లు, ఎయిర్‌పోర్టులు, రైల్వేలు, మెట్రోలు, ఇండస్ట్రియల్ కారిడార్లు వంటి ప్రాజెక్టులతో భారీగా ఉపాధి పెరుగుతోంద న్నారు. దేశంలో ప్రతి సంవత్సరం రూ.12 లక్షల కోట్ల ఇన్‌ఫ్రా పనులు జరుగుతున్నాయని వివరించారు. ప్రతి లక్ష కోట్ల పెట్టుబ డికి 14నుంచి 15లక్షల ఉద్యోగాలు వస్తున్నాయన్నా రు. యువత ను మోదీ 'వికసిత భారతానికి సూపర్ హీరోలు'గా చూ స్తున్నారని అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా కోట్ల మంది యువతకు శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. గ్రావిణ యువతకు కూ డా ఏఐ, ఎంఎల్ వంటి ఆధునిక టెక్నాలజీని మాతృభాషలో నేర్పి స్తున్నామని తెలిపారు. భారత యువత ప్రపంచస్థాయిలో రాణిస్తోం దని కిషన్ రెడ్డి అన్నారు. సెమికండక్టర్లు, స్పేస్, డ్రోన్ టెక్నాలజీలో భారత్ ముందుకు వెళ్తోందన్నారు. చంద్రుడి దక్షిణ ధృవానికి ముందుగా చేరిన దేశం భారత్ అని చెప్పుకొచ్చారు. 'ఆపరేషన్ సిం దూర' సమయంలో స్వదేశీ డ్రోన్లు శత్రు క్షిపణులను అడ్డుకున్నా యని అన్నారు. 2047 నాటికి వికసిత భారత్ లక్ష్య సాధనలో యువత పాత్ర కీలకమన్నారు. యనివర్సిటీలు, కాలేజీలు, పీఎం‘శ్రీ స్కూల్స్ సంఖ్య పెంచామని తెలిపారు. భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని అన్నారు. 2014కు ముందు వందల స్టార్టప్స్ మాత్రమే ఉండగా, ఇప్పుడు 1.2 లక్షలకు పైగా ఉన్నాయన్నారు. మైనింగ్, బొగ్గు రంగాల్లో కూడా మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని యువతకు సూచించారు. మైనింగ్, ఇంజనీరింగ్ వంటి కోర్సులపై యువత దృష్టి సారించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సూచనలు చేశారు.

## మరోసారి పెట్రో ధరల పెంపు

న్యూఢిల్లీ, మే24: పెట్రోల్ డీజిల్ ధరలు వరుసగా మడోసారి పెరిగాయి. శనివారం పెట్రోల్‌పై 87 పైసలు, డీజిల్ పై కేంద్ర ప్రభుత్వం 91 పైసలు పెంచింది. 10 రోజుల్లో ధరలు పెంచటం ఇది మడోసారి. పెట్రోల్, డీజిల్ ధరల పెంపు విషయంలో ఆయిల్ కంపెనీలు ఓ ప్యాట్రన్ ఫాలో అవుతున్నట్లు సోషల్ విడియాలో జోరుగా చర్చ నడుస్తుంది. ఇప్పటి వరకు నాలుగు రోజులకు ఒకసారి పెంచటం జరిగింది. 15వ తేదీ తర్వాత 19.. ఆ తర్వాత 23వ తేదీ.. అంటే ధరల పెంపు మధ్య 4 రోజుల గ్యాప్ ఉండేలా చూసుకుంటున్నారు. ఇదే సమయంలో మరో ఆసక్తికరమైన అంశంపై సోషల్ విడియాలో చర్చ నడుస్తుంది. గతంలో పెట్రోల్, డీజిల్ ధరల పెంపును రాత్రి టైంలో అనౌన్స్ చేసేవాళ్లు.. రేపటి ఉదయం పత్రికల్లో ఆ వార్త వచ్చేసింది. ఇప్పుడు ఈ విధానం మారింది. అర్ధరాత్రి తర్వాత.. తెల్లవారుజామున ధరల పెంపు ప్రకటన చేస్తున్నారు. ఉదయం ఆరు గంటల సమయంలోనే ఈ వార్త జనానికి తెలుస్తుంది. పెంచిన ధరలు ఈ ఉదయం 6 గంటల నుంచే అమల్లోకి వచ్చాయని ప్రకటిస్తున్నారు.

# యాదాద్రిలో వేద పాఠశాల

యాదగిరిగుట్ట, (వార్త వేదిక సూర్య)-మే23:

యాదగిరిగుట్టలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా రూ.100 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. శనివారం ఉదయం యాదగిరిగుట్టకు చేరుకున్న సీఎం రేవంత్ శ్రీలక్ష్మీనర్సింహ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం రూ.43.80 కోట్లతో నిర్మించనున్న వేద



పాఠశాలకు రేవంత్ శంకుస్థాపన చేశారు. కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతితో కలిసి వేదపాఠశాలకు భూమిపూజ చేశారు. అనంతరం రూ.9.87 కోట్లతో కొండపై స్వామివారి నిత్య కల్యాణ మండపం నిర్మాణానికి, రూ.1.41 కోట్లతో వైకుంఠ ద్వారం నుంచి కొండపైకి వెళ్లే మెట్ల మార్గం పై కప్పు నిర్మాణానికి, రూ.1.35 కోట్లతో నిర్మించనున్న రథశాల వైపు మాడవీధులకు మెట్ల నిర్మాణానికి, రూ.43.12 కోట్లతో డార్మిటరీ హాల్స్, దీక్షాపరుల సదన్ నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఉదయం ప్రత్యేక హెలికాప్టర్లో యాదగిరిగుట్ట పెద్దగుట్టపైకి చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డికి.. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, కలెక్టర్ అనురాగ్ జయంతి ఘన స్వాగతం పలికారు. సీఎంతో పాటు శాసనమండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ వేంనరేందర్ రెడ్డి.. యాదాద్రికి చేరుకున్నారు. పవిత్ర పుణ్యక్షేత్రం యాదగిరిగుట్టపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంప్రదాయ వేదపాఠశాల భవనానికి శంకుస్థాపన చేశారు. కంచి కామకోటి పీఠాధిపది శ్రీశంకర విజయేంద్ర సర్వస్వతి స్వామి సమక్షంలో ఈ క్రతువు జరిగింది. రూ.43.79 కోట్లతో క్షేత్రంలోని పెద్దగుట్ట ఆలయ నగరి లేఅవుట్ వద్ద 15 ఎకరాల విస్తీర్ణంలో వేదపాఠశాల భవనం నిర్మించనున్నారు. వచ్చే రెండేళ్లలో నిర్మాణం పూర్తి చేసి తరగతులు ప్రారంభించనున్నారు. అనంతరం





శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారిని సీఎం దర్శించుకున్నారు.

# సొంత భూములకే హిల్ట్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే 23:

హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) పరిధిలోపు పారిశ్రామిక భూముల వినియోగంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక మార్పులకు ప్రణాళికలు సిద్ధం చేసింది. పరిశ్రమల కోసం కేటాయించిన భూములను ఇకపై వాణిజ్య, నివాస, రెండు అవసరాలకూ కలిపి (మిక్స్‌డ్ యూజ్) మార్చుకునేలా ‘హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ (హిల్ట్)’ విధానం అమలుకు పూర్తిస్థాయి మార్గదర్శకాలు విడుదల చేసింది. ఓఆర్ఆర్ పరిధిలోని మొత్తం 21 ఇండస్ట్రియల్ పార్కుల్లో ఉండి సేల్‌డీడ్, సొంత భూములు కలిగిన పరిశ్రమలకే ఈ విధానం వర్తించనుంది. ఏపీఐఐసీ/టీజీఐఐసీ, ప్రభుత్వం, ఇతర ప్రభుత్వ సంస్థలు పరిశ్రమల కోసం కేటాయించిన స్టాండ్ అలోన్ పారిశ్రామిక భూములు కూడా ఈ పరిధిలోకి వస్తాయి. ప్రభుత్వ రంగ సంస్థలకు కేటాయించిన భూములను మినహాయించారు. పరిశ్రమలు, వాణిజ్య శాఖ జారీచేసిన జీవో నెం.18 ప్రకారం ఈ మొత్తం ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్‌లో సాగనుంది. గతంలో విడుదల చేసిన జీవో నెం.27కు కొనసాగింపుగా ఈ మార్గదర్శకాలు రూపొందించారు. ఈ విధానం అమలుకు తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీజీఐఐసీ)ను ప్రభుత్వం నోడల్ ఏజెన్సీగా నియమించింది. దరఖాస్తుల పరిశీలనకు టీజీఐఐసీ స్థాయిలో రెండు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసింది. టీమ్-1 పరిధిలో నాచారం, మల్లాపూర్, చర్లపల్లి, మౌలాలి, ఉప్పల్, సనత్‌నగర్, మేడ్చల్, కుషాయిగూడ, పటాన్‌చెరు, హయత్‌నగర్‌తో పాటు స్టాండ్ అలోన్ యూనిట్లు ఉంటాయి. టీమ్-2 పరిధిలో కూకట్‌పల్లి, జీడిమెట్ల, బాలానగర్, గాంధీనగర్, పాశమైలారం, రామచంద్రాపురం, చందులాల్ బరాదరి, కాటేదాన్ తదితర పార్కులు ఉన్నాయి.

### డీఐఎఫ్ ఇలా..!

ముందుగా ప్రతి పారిశ్రామిక పార్కు లేఅవుట్‌ను ఇండస్ట్రియల్ నుంచి మల్టీ యూజ్‌గా మార్చేందుకు టీజీఐఐసీ హెచ్‌ఎండీఏకు ప్రతిపాదనలు పంపుతుంది. అనంతరం భూ వినియోగ మార్పుపై హెచ్‌ఎండీఏ నోటిఫికేషన్ జారీ చేస్తుంది. ఆ తర్వాత టీజీఐఐసీ పోర్టల్‌లో కామన్ అప్లికేషన్ ఫారం (సీఏఎఫ్) ద్వారా దరఖాస్తు చేయాలి. జీవో 27 ప్రకారం డెవలప్‌మెంట్ ఇంపాక్ట్ ప్రభుత్వ రిజిస్ట్రేషన్ విలువలో రెండు విధాలుగా నిర్ణయించారు. అందులో రోడ్ల వెడల్పు 80 అడుగులలోపు ఉంటే ఆ ప్రాంతానికి రిజిస్ట్రేషన్ విలువలో 30 శాతం, 80 అడుగుల కంటే ఎక్కువ ఉంటే 50శాతం చెల్లించి ‘ఫ్రీ హోల్డ్’గా మార్చుకోవచ్చని ప్రభుత్వం పేర్కొంది. ఒక ప్లాట్‌కు ఒకటి కంటే ఎక్కువ రోడ్లు ఉంటే అత్యంత వెడల్పైన రోడ్డు ప్రాతిపదికన డీఐఎఫ్ లెక్కించనున్నారు. మొత్తం 21 ఇండస్ట్రియల్ పార్కులు, స్టాండ్ అలోన్ భూములు కలుపుకుంటే 9,292 ఎకరాలు ఉండగా రోడ్ల విస్తీర్ణం పోను 4,740 ఎకరాలను ప్లాటెడ్ భూములుగా ప్రభుత్వం గుర్తించింది. దరఖాస్తు సమయంలో 10 శాతం చెల్లించాల్సి ఉంటుంది. భూమి విస్తీర్ణాన్ని బట్టి ప్రాసెసింగ్, పబ్లికేషన్ చార్జీలు కూడా ఉంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది.

### భూమి విస్తీర్ణాన్ని బట్టి ప్రాసెసింగ్ ఫీజు

1 ఎకరం వరకు రూ.20,000
1 నుంచి 5 ఎకరాలు రూ.50,000
5 నుంచి 10 ఎకరాలు రూ.1 లక్ష
10 నుంచి 25 ఎకరాలు రూ.2 లక్షలు
25 నుంచి 50 ఎకరాలు రూ.5 లక్షలు
50 ఎకరాలపైగా రూ.10 లక్షలు.

బకాయిలు క్లియర్ చేయాలి

ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఇప్పటికే ఏర్పాటై, పనిచేస్తున్న సొంత భూములు కలిగిన పరిశ్రమలు మాత్రమే హిల్ట్ పాలసీ కింద దరఖాస్తు చేసుకునే అర్హత పొందుతాయి. సేల్ డీడ్ పూర్తయి ఉండాలి. సదరు పరిశ్రమలు ఈవోటీ, మ్యూటేషన్, ఆస్తి పన్ను, సబ్ డివిజన్ చార్జీలు, డిలే కండోనేషన్ ఫీజులు సహా అన్ని బకాయిలు ముందుగా చెల్లించాల్సి ఉంటుంది.

### దరఖాస్తుల పరిశీలనకు గడువు

దరఖాస్తుల పరిశీలనకు కూడా గడువు ఖరారు చేశారు. జోనల్ మేనేజర్, ఐలా (ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ) కమిషనర్ కలిసి నాలుగు రోజుల్లో పరిశీలన పూర్తి చేసి స్క్రూటినీ కమిటీ పంపించాలి. ఆ కమిటీ కూడా పరిశీలించి మూడు రోజుల్లో అప్రూవల్ కమిటీకి నివేదిక సమర్పించాలి. ఆ తర్వాత ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ఉన్న అప్రూవల్ కమిటీ ఏడు రోజుల్లో అనుమతి, తిరస్కరణ లేదా వాయిదాపై నిర్ణయం తీసుకుంటుంది. లోపాలు ఉంటే వెంటనే ఆన్‌లైన్‌లో నోటీసులు జారీ చేస్తారు. ఒకవేళ దరఖాస్తు తిరస్కరిస్తే 3 రోజుల్లోపు సదరు పరిశ్రమ చెల్లించిన రుసుము రిఫండ్ అవుతుంది. ఓఆర్ఆర్ వెలుపలకు పరిశ్రమలను తరలించే యూనిట్లకు కూడా ప్రత్యేక రాయితీలు ప్రకటించా రు. పాత సబ్సిడీలను కొనసాగించడంతో పాటు విద్యుత్, నీటి కనెక్షన్ ఫీజులను సర్దుబాటు చేస్తారు. ఓఆర్ఆర్ బయట ఇండస్ట్రియల్ పార్కుల్లో ప్లాట్ల కేటాయింపులో ప్రాధాన్యం ఇస్తారు. మల్టీ యూజ్ అనుమతి వచ్చిన తర్వాత కూడా గరిష్ఠంగా ఏడాది పాటు ప్రస్తుత ప్రాంతంలో పరిశ్రమ కొనసాగించుకునే వెసులుబాటు కల్పించారు. దరఖాస్తుల ద్వారా వచ్చే మొత్తాన్ని ప్రత్యేక ఖాతాలో జమ చేయనున్నారు. మొత్తం డీఐఎఫ్ వచ్చిన తర్వాత ప్రాసెసింగ్ ఫీజు, భవిష్యత్ మౌలిక వసతుల అభివృద్ధి కోసం టీజీఐఐసీకి 25 శాతం వాటా మినహాయించి మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వం, హెచ్‌ఎండీఏకు బదిలీ చేస్తారు.

### గడువులోగా ఫీజు చెల్లించకపోతే..

అనుమతి వచ్చిన తర్వాత మిగిలిన 90 శాతం డీఐఎఫ్ను రెండు విడతల్లో చెల్లించాలి. మొదటి 45 శాతం డిమాండ్ నోటీసు వచ్చిన 45 రోజుల్లో, రెండో 45 శాతం మరో 45 రోజుల్లో చెల్లించాల్సి ఉంటుంది. 45 రోజుల గడువు దాటితే నెలకు ఒక శాతం పెనాల్టీ విధిస్తారు. రెండు విడతలకు అదనంగా ఒక్కో నెల చొప్పున గ్రేస్ పీరియడ్ ఇస్తారు. అయినా చెల్లింపులు జరగకపోతే అప్పటివరకు కట్టిన మొత్తం తిరిగిరాదు. దరఖాస్తుదారులను ప్రోత్సహించేందుకు రిజిస్ట్రేషన్ విలువ పెరిగినా ఈ ఏడాది జూన్ 30 వరకు దరఖాస్తు చేసుకున్న వారికి ప్రస్తుత సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు (ఎస్ఆర్ఓ) రేట్లనే కొనసాగించనున్నారు.

## న్యాయవాది దారుణ హత్య

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే23:

హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ ప్రాంతంలో న్యాయవాది ఖాజా మొహియుద్దీన్‌పై ప్రత్యర్థులు దాడికి తెగబడ్డారు. శనివారం ఉదయం ఇంటి నుంచి బయటకు వచ్చిన న్యాయవాదిని దుండగులు కారుతో బలంగా ఢీకొట్టారు. పక్కా ప్లాన్‌తో న్యాయవాది కోసం వేచి చూస్తున్న దుండగులు.. ఖాజా మొహియుద్దీన్ బయటకు వచ్చిన వెంటనే అత్యంత వేగంగా వచ్చి ఢీకొట్టి పరారయ్యారు. కారు ఢీకొట్టిన వెంటనే న్యాయవాది గాల్లోకి ఎగిరి కిందపడ్డారు. దీంతో ఆయనకు తీవ్రమైన గాయాలయ్యాయి. వెంటనే గమనించిన కుటుంబసభ్యులు.. మొహియుద్దీన్‌ను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. అయితే ఆయన అప్పటికే మృతి చెందారు. న్యాయవాదిపై హత్యాయత్నం దృశ్యాలు సీసీటీవీ కెమెరాలో రికార్డ్ అయ్యాయి. న్యాయవాదిపై దాడి సమాచారం తెలుసుకున్న తోటి న్యాయవాదులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖాజా మొహియుద్దీన్‌ను కారుతో ఢీకొట్టిన దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఇది న్యాయవ్యవస్థపైనే దాడి అని వారు అభివర్ణించారు. ఈ ఘటనపై నాంపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. న్యాయవాదిపై దాడికి గల కారణాలు, ఆయనపై ఎవరు దాడి చేశారనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. కారు నంబర్ ఆధారంగా నిందితులను గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఇకపోతే మాసబ్‌ట్యాంక్ వద్ద కారు ఢీకొన్న ఘటనలో తీవ్రంగా గాయపడ్డ న్యాయవాది ఖాజా మొయినుద్దీన్ కన్నుమశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ న్యాయవాది తుదిశ్వాస విడిచారు. న్యాయవాది తన కారు వద్దకు వచ్చి వెనక సీట్లో బ్యాగు పెట్టి.. డ్రైవింగ్ సీట్‌లో కూర్చోబోతున్న సమయంలో ఒక్కసారిగా దుండగులు కారుతో అతివేగంగా దూసుకొచ్చి బలంగా ఢీకొట్టారు. క్షణాల్లోనే ఈ ఘటన చోటు చేసుకుంది. న్యాయవాదికి తీవ్రమైన గాయాలవడంతో వెంటనే కుటుంబసభ్యులు ఆస్పత్రికి తరలించారు. అప్పటికే న్యాయవాది పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. చివరకు చికిత్స పొందుతూ మొయినుద్దీన్ ప్రాణాలు కోల్పోయారు. సీసీటీవీ కెమెరాలను పరిశీలించిన పోలీసులు.. కారు నంబర్ ఆధారంగా నిందితులను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.

## బక్రీద్ సెలవు 28

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే23:

తెలుగు రాష్ట్రాల్లో బక్రీద్(ఈద్ అల్‘అధా) పండుగ తేదీ మారింది. దుల్ హిజ్జా నెలవంక దర్శనం ఆలస్యం కావడంతో మే 28న బక్రీద్ సెలవు దినంగా ప్రకటిస్తూ ప్రభుత్వాలు ఉత్తర్వులు జారీచేశాయి. దీంతో ఆ రోజున అన్ని ప్రభుత్వ కార్యాలయాలు సహా విద్యాసంస్థలు, బ్యాంకులకు సెలవు ఉండనుంది. అయితే.. చంద్రుని దర్శనం ఆధారంగా సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లలో మాత్రం ఈ నెల 27న(బుధవారం) ఈ పండుగను జరుపుకోనున్నారు. తొలుత ప్రకటించిన దాని ప్రకారం.. మే 27న ఉండగా, దానిని మే 28 గురువారం నాటికి మారుస్తూ ఇరు తెలుగు రాష్ట్రాలు అధికారిక ఉత్తర్వులు జారీచేశాయి. వాస్తవానికి ముస్లింలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే పవిత్రమైన పండుగ బక్రీద్.. ఇస్లామిక్ క్యాలెండర్‌లోని చివరి నెల అయిన దుల్‘హిజ్జా 10వ రోజు వస్తుంది. ఆ ప్రకారం ముస్లిం పండుగలు చంద్రదర్శనంపై ఆధారపడి ఉంటాయి. అయితే.. ఈసారి దుల్ హిజ్జా నెలవంక దర్శనం ఒకరోజు ఆలస్యం కావడంతో పండుగ తేదీ మారినట్టు మతపెద్దలు ప్రకటించారు. తెలంగాణ వక్ఫ్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మైనారిటీ సంక్షేమ శాఖల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, సిఫార్సులను పరిశీలించిన ప్రభుత్వం పండుగ సెలవును 28కి మార్చింది. మే 28న సాధారణ సెలవు దినంగా ప్రకటిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు శనివారం ఉత్తర్వులు జారీచేశారు. మరోవైపు.. మే 28న సెలవు ఉంటుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెండు రోజుల క్రితమే ఉత్తర్వులు జారీచేసింది.

# గుడిసెలు లేని ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)




జూన్ 1వ తేదీన ప్రారంభించాలని నిర్ణయించాం. జూన్ 1వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,రాష్ట్ర మంత్రులంతా అక్కడికి వెళ్లి ఈ కార్యక్రమంలో పాల్గొంటాం అని మంత్రి పొంగులేటి తెలిపారు. హైదరాబాద్ మహానగరం క్యూర్ పరిధిలోని 24 నియోజకవర్గాల్లో అల్పాదాయ వర్గాల వారి కోసం లక్ష ఇళ్లు నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వివిధ దఫాలుగా చేసిన సర్వేల ప్రకారం 15 వేల కుటుంబాలు గుడిసెల్లో నివాసం ఉంటున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. వెంటనే ఆ కుటుంబాల న్నింటికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందించాలని రాష్ట్ర క్యాబినెట్ తీర్మానించింది. గుడిసెలు లేని ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణను నిలపాలని క్యాబినెట్ నిర్ణయించింది. వచ్చే ఏడాది జూన్ 26 నుంచి జులై 7వ తేదీ వరకు జరగనున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి వివిధ పనులు చేపట్టేందుకు రూ.1000 కోట్ల నిధులకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో తొలి విడతగా రూ.300 కోట్లు మంజూరుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. విద్యుత్ పంపిణీ, మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఖీఆSలో చేరేందుకు తెలంగాణ డిస్కంలు తయారు చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రంలోని అన్ని జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేసేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రభుత్వం పాఠశాలలతో పాటు అన్ని జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకూ ఉదయం అల్పాహారంతో పాటు పాలు అందించాలని నిర్ణయించింది. రాష్ట్రంలోని డిసిఎంఎస్‌లను మార్క్ ఫెడ్లో విలీనం చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. తెలంగాణ రూరల్ ఇన్‌ఫ్రాస్టక్చర్ కార్పొరేషన్ హాకాలో విలినం చేయాలని క్యాబినెట్ నిర్ణయించింది. పాలమురు‘ రంగారెడ్డి ఎత్తిపోతల పథకం భూ సేకరణ, పునరావాసం, మౌలిక వసతుల సదుపాయాల కల్పనకు రూ.587 కోట్లు కేటాయిస్తూ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. తెలంగాణను 2030 నాటికి ప్రపంచంలోని టాప్ 5 లైఫ్ సైన్సెస్ హబ్‌లలో ఒకటిగా నిలబెట్టాలన్నది రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం. అందుకే నెక్స్ట్ జనరేషన్ లైఫ్ సైన్సెస్ పాలసీ 2026‘30ని రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది. దావోస్‌లో ఈ పాలసీని లాంఛనంగా ఆవిష్కరించాం అని తెపిపారు. ఈ పాలసీ ద్వారా వచ్చే ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగాలతో పాటు 25 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నాం. లైఫ్ సైన్సెస్, ఫార్మా, బయోటెక్, మెడికల్ ఇన్నోవేషన్ రంగాల్లో భారీ పెట్టుబడులకు గమ్యస్థానంగా మారుస్తాం. యువతకు పరిశోధన, తయారీ, డిజిటల్ హెల్త్, గ్లోబల్ ఇన్నోవేషన్ రంగాల్లో మంచి అవకాశాలు కల్పిస్తాం. ఇప్పటివరకు ఎక్కువగా తయారీ విద దృష్టి ఉంటే, ఇక నుంచి విలువైన ఇన్నోవేషన్ విద ఎక్కువ ఫోకస్ పెడతాం. రీసెర్చ్ అండ్ డెవెలప్మెంట్ యనిట్లను కూడా పరిశ్రమలుగా గుర్తించే విధంగా ఈ పాలసీలో మార్పు తీసుకొస్తున్నాం. గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు, గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్లు తెలంగాణకు రావడానికి ఈ పాలసీ ఉపయోగపడుతుందని మంత్రులు వివరించారు.

### ఐదేళ్లలో ఐదు లక్షల ఉద్యోగాలు

రాష్ట్రాన్ని లైఫ్ సైన్సెస్, ఫార్మా, బయోటెక్, మెడికల్ ఇన్నోవేషన్ రంగాల్లో భారీ పెట్టుబడులకు గమ్యస్థానంగా మారుస్తామన్నారు. యువతకు పరిశోధన, తయారీ, డిజిటల్ హెల్త్, గ్లోబల్ ఇన్నోవేషన్ రంగాల్లో మంచి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. ఇప్పటివరకు ఎక్కువగా తయారీ రంగంపై దృష్టి పెట్టగా, ఇక నుంచి ఇన్నోవేషన్‌పై దృష్టి సారించాలని నిర్ణయించినట్లు చెప్పారు. రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఆర్ అండ్ డీ) యూనిట్లను కూడా పరిశ్రమలుగా గుర్తించే విధంగా ఈ పాలసీలో మార్పులు తీసుకొస్తున్నామని తెలిపారు. గ్లోబల్ కేపబిలిటీ, ఇన్నోవేషన్ సెంటర్లు తెలంగాణకు రావడానికి ఈ పాలసీ ఉపయోగపడుతుందని అన్నారు.

# పాలీసెట్‌లో బాలికలదే పైచేయి

హైదరబాద్, (వార్త వేదిక సూర్య)-మే23:

తెలంగాణ పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఫలితాలు విడుదలయ్యాయి. హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని ఎస్బీటెట్ కార్యాలయంలో విద్యాశాఖ కమిషనర్ ఈ ఫలితాలను విడుదల చేశారు. ఈ నెల 13న జరిగిన ఈ పరీక్షలకు మొత్తం 98,029 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో 82.94 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇందులో బాలికలు 86.38 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 72.92 ఉత్తీర్ణత సాధించారు. ఈ ఫలితాల్లో వరంగల్ కు చెందిన నామాల లోకేశ్ ఫస్ట్ ర్యాంక్ సాధించగా.. సూర్యాపేటకు చెందిన బానోతు హేమనాథ్ సెకండ్ ర్యాంక్ సాధించారు. ఈసారి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా, అత్యంత సులభంగా ఫలితాలను చేరవేసేందుకు తెలంగాణ ప్రభుత్వ ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ (ఈఎస్ డీ) విభాగం సరికొత్త డిజిటల్ విధానాన్ని తీసుకువచ్చింది. ప్రముఖ డిజిటల్ సేవా వేదిక మీ సేవ వాట్సాప్, చాట్‌బాట్ ద్వారా ఫలితాలను నేరుగా అభ్యర్థుల మొబైల్ ఫోన్లకే పంపుతున్నారు. గత ఏడాది నవంబర్ 18న ప్రారంభమైన మీ సేవ వాట్సాప్ సేవలు విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా మారాయి. టీజీ పాలిసెట్ ఫలితాలు అధికారిక మీ సేవ వాట్సాప్ నంబర్ (8096958096) ద్వారా నేరుగా అభ్యర్థులకు అందుతాయి. ఇది పూర్తిగా అవుట్‌బౌండ్ సేవ. అంటే అభ్యర్థులు ఫలితాల కోసం ప్రత్యేకంగా ఎలాంటి మెసేజ్ చేయాల్సిన అవసరం లేదు. పరీక్ష రాసి, రిజిస్టర్ చేసుకున్న అభ్యర్థుల మొబైల్ నంబర్లకు ఫలితాలు విడుదలైన వెంటనే మార్కుల వివరాలు పీడీఎఫ్ రూపంలో ఆటోమేటిక్‌గా వస్తాయి. విద్యార్థులు, తల్లిదండ్రులు తమ వాట్సాప్‌కు వచ్చిన ఆ పిడిఎఫ్‌ను తక్షణమే చూసుకోవడంతో పాటు, భవిష్యత్ అవసరాల కోసం డౌన్‌లోడ్ చేసి భద్రపరుచుకోవచ్చు. ఈ సరికొత్త సాంకేతికత ద్వారా విద్యార్థులకు, తల్లిదండ్రులకు టెన్షన్ లేకుండా, సర్వర్ సమస్యలు రాకుండా పరీక్ష ఫలితాలు వేగంగా, సురక్షితంగా అందుతాయని ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ (ఈఎస్డీ) కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# సిపిఎం సీనియర్ నాయకులు బెల్లి మల్లయ్య, పాలకూరి నర్సింహా మరణం పార్టీకి తీరని లోటు

## సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్

రామన్నపేట ( వార్త వేదిక సూర్య )

కొమ్మాయిగూడెం సిపిఎం సీనియర్ నాయకుడు బెల్లి మల్లయ్య, శోభనాద్రిపురం సిపిఎం సీనియర్ ఇప్పుడు పాలకూరి నరసింహ ఇద్దరు అనారోగ్యంతో మరణించగా సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేకా అశోక్ రెడ్డి మాట్లాడుతూ కామ్రేడ్ బెల్లి మల్లయ్య పాలకూరి నరసింహ మరణం పార్టీ ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని అన్నారు గత కాలం నుండి గ్రామంలో ప్రజా సమస్యలపై సిపిఎం చేసే ప్రజా ఉద్యమాలకు బాసటగా నిలిచారని గ్రామ అభివృద్ధిని కోసం పాటుపడ్డారని అన్నారు ఢిల్లీ మల్లయ్య మేజర్ రావణపేట గ్రామపంచాయతీ వార్డు సభ్యులుగా శాఖ కార్యదర్శిగా పనిచేసే అనేక ఆటుపోట్లు ఎదుర్కొని గ్రామంలో పార్టీని కాపాడాలని పాలకూరి నరసింహ కందాల రంగారెడ్డి సారథ్యంలో శోభనాద్రి పురం గ్రామంలో దోపిడీ వర్గాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేసి కడదాకా నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పని చేశారని అన్నారు ఏకకాలంలో రెండు గ్రామాల్లో ఇద్దరు సిపిఎం నిబద్ధతగల కామ్రేడ్స్ ను కోల్పోవడం విచారకరమన్నారు



వారి ఆశయ స్ఫూర్తితో ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షుడు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి,కందుల హనుమంతు కల్లూరి నాగేష్ నాయకులు నాగటి ఉపేందర్ ఎండి రషీద్ బొడిగే రజిత, నీల ఐలయ్య, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివకుమార్, శాఖా కార్యదర్శులు శానకొండ వెంకటేశ్వర్లు గోగు లింగస్వామి,అంబటి సురేందర్ రెడ్డి,పొట్ల చేరు అచ్చాలు,శానగొండ రామచంద్రం ఎర్ర రవీందర్,పొట్లచెరువు నాగయ్య,ఎర్ర కాటమయ్య, కొమ్ము అంజయ్య,బీంపాక ప్రశాంత్,గుణగంటి మల్లేశం,ఎర్ర సాయులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ గొర్రెల, మేకల అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ సరిత తిరుపతియ్యకు కురుమ సంఘం శుభాకాంక్షలు

- చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్యకు వినతిపత్రం -- పోలీస్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన చైర్‌పర్సన్

రాజేంద్రనగర్ మే 23 ( వార్త వేదిక సూర్య ) :



"జై శ్రీరామ్.. జై మల్లన్న.. జై బీరప్ప" నినాదాల మధ్య తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం 15/1951 ప్యానెల్-2 నాయకులు తెలంగాణ గొర్రెలు మరియు మేకల అభివృద్ధి సహకార సమైక్య నూతన చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కురుమ కులానికి చెందిన మహిళ కీలక పదవిని చేపట్టడం పట్ల సంఘం నాయకులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బక్రీద్ పండుగ నేపథ్యంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి హైదరాబాద్ పరిసర ప్రాంతాలకు గొర్రెల వ్యాపారం కోసం వచ్చే గొర్ల కాపర్లకు ఎదురవుతున్న ఇబ్బందులపై చైర్‌పర్సన్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఈ నెల 24 నుంచి 28వ తేదీ వరకు పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్, మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గొర్రెల వ్యాపారం నిర్వహించే సమయంలో స్థానికంగా కొందరు ఆటంకాలు కల్పిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు.వినతిపై స్పందించిన సరిత తిరుపతయ్య గారు సమస్యను సీరియస్‌గా తీసుకొని వెంటనే పోలీస్ శాఖ అధికారులతో పాటు సంబంధిత ఏసీపీకి ఫోన్ చేసి గొర్ల కాపర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించినట్లు సంఘం నాయకులు తెలిపారు. చైర్‌పర్సన్ స్పందన పట్ల కురుమ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కురుమ సంఘం ప్యానెల్-2 నాయకులు దొడ్డి శ్రీనాథ్, కారికే సత్యనారాయణ, మాదారం కృష్ణ, మాజీ కౌన్సిలర్ వెంకటేశ్వర్లు, సురేష్, బెల్లి రవి, అశోక్, ఆడికే సంతోష్, కారికే సాయి, రమేష్ కురుమ, పూజారి ప్రవీణ్, ఐల్లేష్, పోచయ్య, శ్రీనివాస్, రాజు, కిరణ్, తిమప్ప, శేఖర్, శంకర్, నరేష్, రాము, నదు, చిన్న తదితరులు పాల్గొన్నారు

# గొర్రెల వ్యాపారుల సమస్యల పరిష్కారానికి చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య సానుకూల స్పందన

- పోలీస్ అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని సూచన
- చైర్‌పర్సన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కురుమ సంఘం నాయకులు

రాజేంద్రనగర్ మే 23 ( వార్త వేదిక సూర్య ) :



తెలంగాణ గొర్రెలు మరియు మేకల అభివృద్ధి సహకార సమైక్య చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య ని శనివారం తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం (15/1951 ప్యానెల్-2) నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ పాలమూరు కురుమ సంఘం జంట నగరాల అధ్యక్షులు, కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్. వెంకటేష్, హెచ్‌పీకేఎస్ ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు మందారం కృష్ణ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా నాయకులు చైర్‌పర్సన్ దృష్టికి గొర్రెల వ్యాపారుల సమస్యలను తీసుకెళ్లారు. రాబోయే బక్రీద్ పండుగ నేపథ్యంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుండి నగరానికి వచ్చి గొర్రెల వ్యాపారం నిర్వహిస్తున్న గొర్ల కాపరులకు స్థానికంగా ఎదురవుతున్న ఇబ్బందులను, వ్యాపార నిర్వహణలో ఉన్న ఆటంకాలను వారు కూలంకషంగా వివరించారు. వ్యాపారుల సమస్యలపై చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య సానుకూలంగా స్పందించారు. వెంటనే ఆమె పోలీస్ శాఖ ఉన్నతాధికారులతో పాటు సంబంధిత ఏసీపీ తో ఫోన్‌లో మాట్లాడారు. పండుగ సీజన్‌లో గొర్రెల వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు, వేధింపులు కలగకుండా క్షేత్రస్థాయిలో తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చైర్‌పర్సన్ తక్షణమే స్పందించడం పట్ల కురుమ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు దొడ్డి శ్రీనాథ్, కారికే సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ ఎస్. వెంకటేష్, చిన్నపల్లి సురేష్, అశోక్, ఆడికే సంతోష్, కారికే సాయి, రమేష్ కురుమ, పూజారి ప్రవీణ్, ఐల్లేష్, ఉప్పల్ శ్రీను, పోచయ్య, శ్రీనివాస్, రాజు, రవి, ఆనంద్, శంకర్, శేఖర్, కిరణ్, నరేష్, రిషి, రామ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు -- చెరువుల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు

## - హైడ్రా కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్ మే 23 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ భూముల పరిరక్షణ, చెరువులు -- కుంటల సంరక్షణ మరియు సుందరీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను కోరారు. ఈ మేరకు బుద్ధ భవన్‌లోని హైడ్రా కార్యాలయంలో కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో విలువైన ప్రభుత్వ భూములు అక్రమ ఆక్రమణలకు గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు హైడ్రా ప్రత్యేక దృష్టి పెట్టి కఠిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. భవిష్యత్ తరాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ భూములను రక్షించడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురికాకుండా వాటి పూర్తి స్థాయి సరిహ ద్దులను గుర్తించి రక్షించాలని కోరారు. ముఖ్యంగా మార్కండేయ నగర్‌లోని నర్సబాయ్ కుంటను సుందరీకరించి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని సూచించారు. గగన్ పహాడ్‌లోని అప్ప చెరువును పరిరక్షించి ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయాలని కోరారు.అలాగే రాజేంద్రనగర్‌లోని పత్తి కుంట చెరువును అందంగా తీర్చిదిద్దుతూ ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించే విధంగా అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. చెరువుల సంర క్షణతో పర్యావరణ పరిరక్షణతో పాటు భూగర్భ జలాల స్థాయి పెరుగుతుందని, ప్రజలకు విశ్రాంతి -- వినోద కేంద్రాలుగా మారే అవకాశం ఉంటుందని అన్నారు.ఎమ్మెల్యే వినతిపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు, చెరువులు -- కుంటల సంరక్షణకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని తెలిపారు. అక్రమ ఆక్రమణలపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.



# భక్తి భజన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక నరేష్

సికింద్రాబాద్, మే 23(వార్త వేదిక సూర్య)

జింఖానా గ్రౌండ్స్ లో శనివారం చికోటి ప్రవీణ్ ఆధ్వర్యంలో ఘనంగా కాన్ఫ్లూయన్స్, రిథమ్ ఆఫ్ భక్తి భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మోండా మార్కెట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఈ కార్యక్రమాన్ని ఇంతా ఘనంగా ఏర్పాటు చేసిన ప్రజలకు నాయకులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

# తెలంగాణ మహిళా కమిషన్ సభ్యురాలిగా సదాలక్ష్మికి ఘన సన్మానం

రాజేంద్రనగర్ మే 23 ( వార్త వేదిక సూర్య ) :





రాజేంద్రనగర్‌కు చెందిన మహిళా నాయకురాలు, గ్రేస్ స్వచ్ఛంద సంస్థ ఛైర్మన్ కుమారి అబ్దేసి సదాలక్ష్మి ని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమించడంతో రాజేంద్రనగర్ ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో వివిధ దళిత సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహిళా సాధికారత, సామాజిక సేవా కార్యక్రమాల్లో సదాలక్ష్మి చేసిన సేవలను కొనియాడారు. మహిళల సమస్యల పరిష్కారంలో ఆమె మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.సన్మాన కార్యక్రమంలో వనం నర్సింహా మాదిగ, కోరని దయానంద్, పోయిల జీవన్ దాస్, పోతురాజు యాదయ్య మాదిగ, క్యాసారం శంకర్ రావు మాదిగ, గుంటి సురేష్ మాదిగ, దాసరి రమేష్, పచ్చ శ్రీనివాస్, పచ్చ నర్సింగ్ రావు, గోల్కొండ రాజు కుమార్, ఎడ్లకాడి సూర్యం, కాచూరి నర్సింగ్ రావు, గోల్కొండ లేవి రాజ్, మన్నె శేఖర్, ఎడ్లకాడి చంద్రశేఖర్, నాగని సురేష్, కవ్వగూడెం జనార్దన్, గౌతమ్, బర్ల సుమన్, ఎడ్లకాడి అనిల్ కుమార్, రాము, గిరిబాబు, ఆనంద్, కెన్ని తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి



## - కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని జిహెచ్ఎంసి ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్

రాజేంద్రనగర్ , మే 23 ( వార్త వేదిక సూర్య ) :

రంగారెడ్డి జిల్లా పరిధిలో జిహెచ్ఎంసి ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కార్మికులందరికీ కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించి పర్మినెంట్ చేయాలని జిహెచ్ఎంసి ఎంప్లాయిస్ యూనియన్ రంగారెడ్డి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.శనివారం బండ్లగూడ జాగిర్ చౌరస్తా వద్ద నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో సిఐటియు నాయకులు సురేష్ అధ్యక్షతన కార్మికులతో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జాజాల రుద్రకుమార్, జిహెచ్ఎంసి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు హాజరై కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు.వారు మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్, మల్కాజ్‌గిరి, చార్మినార్, శేరిలింగంపల్లి జోన్లలో పనిచేస్తున్న కార్మికులందరికీ సమాన వేతన విధానం అమలు చేయాలని కోరారు. ఇటీవల రంగారెడ్డి జిల్లాలోని పలు మున్సిపాలిటీలను జిహెచ్ఎంసిలో విలీనం చేసినప్పటికీ, ఇప్పటికీ మున్సిపల్ స్థాయి వేతనాలే చెల్లిస్తున్నారని విమర్శించారు.బండ్లగూడ జాగిర్ కార్మికులు ఎన్నో రోజులుగా చేసిన పోరాటాల ఫలితంగా ఈ నెల నుంచి జిహెచ్ఎంసి వేతనాలు అమలు చేస్తున్నారని తెలిపారు. అదే విధంగా నార్సింగి, మణికొండ తదితర ప్రాంతాల్లో జిహెచ్ఎంసి పరిధిలోకి వచ్చిన అన్ని గ్రామాల కార్మికులకు కూడా వెంటనే జిహెచ్ఎంసి వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.జిహెచ్ఎంసి కార్మికులు, సూపర్వైజర్లందరినీ పర్మినెంట్ చేయాలని, లేదంటే కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు, సూపర్వైజర్లకు రూ.30 వేల వేతనం, అదనంగా రూ.3 వేల పెట్రోల్ అలవెన్స్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ప్రమాదాల్లో మరణించిన మున్సిపల్ కార్మికులకు రూ.25 లక్షల ఇన్సూరెన్స్ పథకం అమలు చేయాలని, 60 ఏళ్లు పైబడిన కార్మికులను తొలగిస్తే వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే రిటైర్మెంట్ బెనిఫిట్స్‌గా రూ.10 లక్షలు, వారసులు లేని వారికి రూ.15 లక్షలు ఇవ్వాలని కోరారు.మరణించిన కార్మికుల అంత్యక్రియల కోసం రూ.30 వేల మట్టి ఖర్చులు ఇవ్వాలని, ఆదివారాలు, పండుగల సెలవులు, వారాంతపు సెలవులు కల్పించి 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని తెలిపారు.మూడు కార్పొరేషన్ పరిధిలో ఎస్ఎఫ్ఏలు, జవాన్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని, సూపర్వైజర్ లేని గ్రూపులకు వెంటనే సూపర్వైజర్లను నియమిం చాలని డిమాండ్ చేశారు. సూపర్వైజర్లు మరణించిన పక్షంలో వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు.మున్సిపల్ కార్మికులకు డబుల్ బెడ్‌రూమ్, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలని, బయోమెట్రిక్ అటెండెన్స్ విధానంలో మార్పులు చేసి పని ప్రదేశాల వద్దనే హాజరు నమోదు చేసే విధానం తీసుకురావాలని తెలిపారు.కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కార్మికులు, సూపర్వైజర్లు ఐక్యంగా పోరాటం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. సమావేశంలో పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

సంపుటి : 2 సంచిక: 4 వార్త వేదిక సూర్య || హైదరాబాద్ ఆదివారం, మే 24, 2026 ||




# శంషాబాద్‌లో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

## - 9 మంది అరెస్ట్.. రూ.35 వేల నగదు, సెల్‌ఫోన్లు స్వాధీనం

రాజేంద్రనగర్ మే 23 ( వార్త వేదిక సూర్య ) :

శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హమీదుల్లానగర్ గ్రామంలో ఉన్న బటర్‌ఫ్లై ఫామ్ హౌస్‌పై పోలీసులు ఆకస్మిక దాడి నిర్వహించి పేకాట ఆడుతున్న 9 మందిని అరెస్ట్ చేశారు.పోలీసుల సమాచారం మేరకు శుక్రవారం తెల్లవారుజామున 2:30 గంటల సమయంలో కొంతమంది వ్యక్తులు అక్రమంగా మూడు కార్డుల పేకాట బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు సమాచారం అందింది. దీంతో శంషాబాద్ పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని దాడి చేపట్టారు.ఈ దాడిలో పేకాట ఆడుతున్న 9 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.35 వేల నగదు, 8 సెల్‌ఫోన్లు, పేకాట ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.పట్టుబడిన వారిపై తెలంగాణ స్టేట్ గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు శంషాబాద్ ఇన్‌స్పెక్టర్ కె. నరేందర్ రెడ్డి తెలిపారు.

# కారు ఢీకొని తాపీ మేస్త్రికి గాయాలు

## సీఐటీయూ చొరవతో రూ.35 వేల సహాయం

రాజేంద్రనగర్ మే 23 ( వార్త వేదిక సూర్య ) :



బిల్డింగ్ వర్కర్‌గా పనిచేస్తున్న కొలక రాజు (తాపీ మేస్త్రి) పని ముగించుకుని కిస్మత్పూర్ నుంచి బద్వేల్‌కు తన టూవీలర్‌పై వస్తుండగా ఎదురుగా వచ్చిన కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రాజుకు స్వల్ప గాయాలు అయ్యాయి. వెంటనే ఆయన బద్వేల్ యూనియన్ సీఐటీయూ బిల్డింగ్ నాయకులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న యూనియన్ అధ్యక్షుడు చంద్రశేఖర్, కార్యదర్శి బచ్చులకూర స్వామి సంఘటన స్థలానికి చేరుకుని కారు యజమానితో మాట్లాడారు. అనంతరం బాధితుడి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.35 వేల సహాయం ఇప్పించారు. ఒకేసారి మొత్తం డబ్బులు అందించడంతో ఇరు పక్షాలు రాజీకి వచ్చాయి.

కార్మికుల కోసం నిరంతరం పనిచేస్తున్న సీఐటీయూ సంఘానికి బాధితుడు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి కాట్రావత్ కవిత, వెంకట్రావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యం కోసం ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

గట్టుప్పల.మే 23.వార్త వేదిక సూర్య:



గట్టుప్పల మండల కేంద్రనికి చెందిన పగిల్ల కలమ్మ భర్త యాదయ్య నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో మెరుగైన చికిత్స నిమిత్తం సీఎం సహాయనిది నుండి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో 2,50000 రెండు లక్షల యాభై వేల రూపాయల ఎల్ఓసి మంజూరు పత్రాన్ని శనివారం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నివాసంలో వారి కుటుంబ సభ్యులు పగిల్లా యాదయ్య కు అందజేశారు . వీరి వెంట ఉన్న కాంగ్రెస్ నాయకులు దోర్నాల భరద్వాజ్ నేత మాట్లాడుతూ వెనుకబడిన ప్రజలందరికీ కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా సీఎం సహాయ నిధి నుండి వైద్య సదుపాయం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తోందని అన్నారు ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరినీ ఆదుకునే వ్యక్తి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అని కొనియాడారు

# ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేసిన కార్పొరేటర్ గుండెబోయిన పుష్పలత వెంకటేశ్వర్లు

నల్లగొండ బ్యూరో, మే 23 (వార్తా వేదిక సూర్య )



రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని నల్లగొండ టౌన్ 28 వ డివిజన్ కార్పొరేటర్ గుండెబోయిన పుష్పలత వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్ర ఆస్పత్రిలో పండ్లు, బ్రెడ్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గుండెబోయిన మల్లయ్య యాదవ్, జిజిహెచ్ ఇన్చార్జి సూపరిడెంట్ డాక్టర్ నగేష్ , ఆర్. ఎం. ఓ లు జల్లెల సత్తయ్య యాదవ్ గంగనబోయిన లోహిత్ దాసరి రాజు నాజర్ , పేరం మల్లేష్ గంగనబోయిన భాగ్యలక్ష్మి, మద్ది పద్మిని, పెద్దగోని సురేష్ గౌడ్, ఉడుత అశోక్,మండలి నాగరాజు, పండుగ నాగరాజు,కడారి లోహిత్ కళ్యాణ్ మద్ది శంకర్, చనగోని వెంకన్న గౌడ్,జరిగే లింగస్వామి, అయితగోని లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆల్కాపూర్ టౌన్‌షిప్‌లో మహిళ వేధింపుల కేసు ఛేదన





## - నిందితుడిని అరెస్ట్ చేసిన నార్సింగి పోలీసులు

రాజేంద్రనగర్ మే 23 ( వార్త వేదిక సూర్య ) :

నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మహిళ వేధింపుల కేసును పోలీసులు వేగంగా ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు.ఈ నెల 19న బాధిత మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, 14వ తేదీ అర్ధరాత్రి సమయంలో ఆల్కాపూర్ టౌన్‌షిప్‌లోని ప్లే స్కూల్ నుంచి తన చిన్నారిని తీసుకుని ఇంటికి వెళ్తుండగా ఓ గుర్తుతెలియని వ్యక్తి ఆమెను వెంబడించి అసభ్యంగా ప్రవర్తించినట్లు తెలిపింది. వెనుక నుంచి వచ్చి ఆమె దుస్తులను పైకి లాగడంతో బాధితురాలు కేకలు వేయగా నిందితుడు అక్కడి నుంచి పారిపోయాడు.బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా నార్సింగి పోలీసులు బీఎన్ఎస్ సెక్షన్ 78, 79 కింద కేసు నమోదు చేశారు. ఘటనకు సంబం ధించిన సీసీటీవీ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు.సీసీటీవీ ఫుటేజ్, సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. అరెస్టైన నిందితుడు వడ్డె నాగరాజు (26)గా గుర్తించారు. ప్రస్తుతం గండిపేట్ మండలం పుప్పాలగూడలో నివాసం ఉంటుండగా, స్వస్థలం మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట్ మండలం చాకలిపల్లి గ్రామం అని వెల్లడించారు.నిందితుడికి గతంలో ఎలాంటి క్రిమినల్ రికార్డు లేదని పోలీసులు తెలిపారు.ఈ వివరాలను నార్సింగి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో హరికృష్ణ రెడ్డి వెల్లడించారు.

# 16 ఏళ్లుగా మురుగు జలపాతం





## గగన్‌పహాడ్ అండర్‌పాస్ ప్రజలకు నరకయాతన

## - ప్రభుత్వం నిద్రలోనా..?
## - ప్రజల ప్రాణాలతో అధికారుల ఆటలు..!
## - శాశ్వత పరిష్కారం చేయలేని పాలకుల వైఫల్యంపై మండిపడుతున్న ప్రజలు

రాజేంద్రనగర్ మే 23 ( వార్త వేదిక సూర్య ):

రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలో గగన్‌పహాడ్ వైపు వెళ్లే ఓల్డ్ కర్నూల్ రోడ్ అండర్‌పాస్ వద్ద గత 16 సంవత్సరాలుగా కొనసాగుతున్న డ్రైనేజీ లీకేజీ సమస్య ప్రజలకు శాపంగా మారిందని బీజేపీ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు సూరరెడ్డి వినయ్ రెడ్డి తెలిపారు.2009లో అండర్‌పాస్ ప్రారంభమైన నాటి నుండి మురుగు నీరు జలపాతం లాగా ప్రధాన రహదారిపై పడుతూనే ఉన్నా ఇప్పటి వరకు అధికారులు, ప్రజాప్రతినిధులు శాశ్వత పరిష్కారం చూపకపోవడం దారుణమని ఆయన మండిపడ్డారు.ప్రతి రోజు వేలాది మంది ప్రయాణించే ఈ ప్రధాన రహదారిపై డ్రైనేజీ మురుగు నీరు ప్రవహిస్తూ తీవ్ర దుర్వాసన వెదజల్లుతోందని, దోమల వ్యాప్తి, అంటువ్యాధుల భయం, ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదకర పరిస్థితులతో ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

ముఖ్యంగా వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారి నీటి నిల్వలు ఏర్పడి వాహనదారులు జారిపడే ప్రమాదాలు పెరుగుతున్నాయని అన్నారు.2009 నుండి ఇదే స్థానిక ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ సమస్య మాత్రం యథాతథంగానే కొనసాగుతోందని, ప్రజల ఇబ్బందులు పాలకులకు కనిపించడం లేదని విమర్శించారు.ప్రజలు మురుగు నీటిలో ప్రయా ణించాలా..? లేక అధికారులు కార్యాలయాల్లో కూర్చొని చూస్తూ ఉండాలా..?" అంటూ సూరరెడ్డి వినయ్ రెడ్డి ప్రశ్నించారు.

ఇంత కీలకమైన రహదారిపై సమస్యను ఏళ్ల తరబడి పట్టించుకోకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు.జీహెచ్ఎంసీ, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ మరియు సంబంధిత శాఖలు వెంటనే స్పందించి తాత్కాలిక మరమ్మతులతో కాలక్షేపం చేయకుండా శాశ్వత పరిష్కారం చేయాలని, లేకపోతే స్థానిక ప్రజలతో కలిసి భారీ స్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# విలీన వార్డులకు 20 వేల లీటర్ల ఉచిత నీరు ఇవ్వాలి



## హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ ఎండీకి ఏసీఎఫ్ వినతి

రాజేంద్రనగర్ మే 23 ( వార్త వేదిక సూర్య ) :

హైదర్‌షాకోట్, కిస్మత్‌పూర్ ప్రాంతాలకు కూడా 20 వేల లీటర్ల ఉచిత నీటి పథకాన్ని అమలు చేయాలని ఆల్ కాలనీస్ ఫెడరేషన్ (ఏసీఎఫ్) డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి, ఐఏఎస్‌కు వినతి పత్రం సమర్పించారు.జీహెచ్ఎంసీలో విలీనమైనప్పటికీ ఈ ప్రాంతాలప్రజలకు ఇప్పటివరకు ఉచిత నీటి పథకం వర్తింపజేయలేదని ప్రతినిధులు తెలిపారు. వెంటనే పథకాన్ని అమలు చేసి స్థానిక ప్రజలకు ఉపశమనం కల్పించాలని కోరారు.అలాగే గంధంగూడతో పాటు పలు వార్డుల్లో వినియోగంలో లేని నీటి రిజర్వా యర్లను పునరుద్ధరించి తాగునీటి సరఫరాను మెరుగు పరచాలని విజ్ఞప్తి చేశారు.వినతిపై స్పందించిన హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ ఎండీ అశోక్ రెడ్డి, ఉచిత నీటి అంశాన్ని సీఎం కార్యాలయం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. వినియోగంలో లేని రిజర్వాయర్లను పరిశీలించి ప్రజా వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏసీఎఫ్ అధ్యక్షుడు వినయ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేందర్ బాబు, ఉపాధ్యక్షుడు నదీమ్, కార్యవర్గ సభ్యులు విజయ్ పద్మనాభన్, రవి రాజా పాల్గొన్నారు.



# హత్య చేసి ప్రమాదంగా చిత్రీకరించిన భార్య, ప్రియుడు మరియు ఆమె అక్కను అరెస్ట్ చేసిన చందంపేట పోలీసులు

దేవరకొండ మే 23 ( వార్తా వేదిక సూర్య):-

తేది 19-05-2026 న చందంపేట మండలం బిల్డింగ్ తండాకు చెందిన రమావత్ నర్సింహ (51) తెల్దావరపల్లి గ్రామానికి వెళ్లే రహదారి పక్కన తన మోటార్ సైకిల్‌తో కిందపడి మృతదేహంగా కనిపించాడు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న చందంపేట ఎస్ఐ లోకేష్ సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. అనంతరం మృతుడి కుమారుడు రమావత్ రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

దర్యాప్తు ప్రారంభ దశలో ఇది రోడ్డు ప్రమాదంగా కనిపించినప్పటికీ, పోలీసులు పలు కోణాల్లో విచారణ కొనసాగించారు. ఈ క్రమంలో మృతుడి రెండవ భార్య రమావత్ జ్యోతిపై అనుమానాలు వ్యక్తమవడంతో, తేది 22-05-2026 న డిండి సీఐ బీసన్న గారు కేసును తదుపరి విచారణ నిమిత్తం స్వీకరించి, జ్యోతిని విచారించారు

విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. రమావత్ జ్యోతి తన అక్క రమావత్ లక్ష్మి మరియు తన ప్రియుడు నేనావత్ రాజుతో కలిసి ముందస్తు పథకం ప్రకారం హత్య చేసినట్లు ఒప్పుకుంది

కేసు వివరాల ప్రకారం, నిందితులు ముగ్గురు కలిసి రమావత్ నర్సింహను ఎస్ఎల్బీసీ క్యాంపు నుండి తెల్దేవరపల్లి గ్రామానికి వెళ్లే రహదారి సమీపంలోని కోరుట్ల శివారుకు తీసుకెళ్లారు. అక్కడ మృతుడికి మద్యం తాగించి, అనంతరం అతని నోరు మరియు ముక్కు మూసి హత్య చేశారు. తర్వాత ఈ ఘటనను రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు మృతుడిని అతని మోటార్ సైకిల్ పక్కన పడవేసి సీన్ క్రియేట్ చేశారు.

అంతేకాకుండా, మృతుడు గతంలో మోటార్ వాహనాల బ్యాటరీల దొంగతనాలకు పాల్పడేవాడని, అతనిపై దేవరకొండ టౌన్ పోలీస్ స్టేషన్‌లో రెండు కేసులు నమోదై ఉన్న విషయాన్ని ఉపయోగించుకొని, ఘటన స్థలంలో ట్రాక్టర్ బ్యాటరీ మరియు పానర్‌ను ఉంచి, మృతుడు దొంగతనానికి వెళ్లి వస్తూ ప్రమాదానికి గురైనట్లు నమ్మించే ప్రయత్నం చేశారు.

పోలీసులు సాంకేతిక ఆధారాలు, అనుమానితుల కదలికలు, స్థానిక సమాచారం ఆధారంగా విచారణను వేగవంతం చేయగా, నిందితుల కుట్ర బయటపడింది. అనంతరం నిందితులైన రమావత్ జ్యోతి, రమావత్ లక్ష్మి మరియు నేనావత్ రాజును అదుపులోకి తీసుకొని విచారించగా హత్య జరిగిన విషయాన్ని అంగీకరించారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న వస్తువులు

1) ఒక మోటార్ సైకిల్
2) రెండు మొబైల్ ఫోన్లు
3) ఒక ట్రాక్టర్ బ్యాటరీ మరియు పానర్
4) మృతుడికి మద్యం తాగించిన రాయల్ స్టాగ్ ఖాళీ క్వార్టర్ సీసా
5) ఎల్ఐసీ ఇన్సూరెన్స్ బాండ్

**నిందితుల వివరాలు**

1) రమావత్ జ్యోతి, భర్త రమావత్ నర్సింహ, వయస్సు 38 సంవత్సరాలు, కులం ఎస్టీ (లంబాడీ), నివాసం బిల్డింగ్ తండా, చందంపేట మండలం


2) రమావత్ లక్ష్మి, భర్త రమావత్ హన్మంతు, వయస్సు 40 సంవత్సరాలు, కులం ఎస్టీ, నివాసం పద్మారాం తండా, సిద్దాపూర్ మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా

3) నేనావత్ రాజు, వయస్సు: 40 సంవత్సరాలు, నివాసం: ఎద్దుమిట్ట తండా, సిద్దాపూర్ మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా

ఇట్టి కేసును గౌరవ దేవరకొండ డీఎస్పీ గారి పర్యవేక్షణలో డిండి సీఐ బీసన్న, చందంపేట ఎస్ఐ లోకేష్, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, పీసీలు లచ్చు, నరసింహ, హెచ్‌జీలు యాదయ్య, రాందాస్ తదితర పోలీసు సిబ్బంది సమర్థవంతంగా ఛేదించారు. కేసును ఛేదించిన పోలీసు బృందాన్ని జిల్లా ఎస్పీ అభినందించారు

# నిరుపేద కుటుంబ మహిళాలకు ఆర్ కె ఫౌండేషన్ మరియు బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ గార్ల ఆర్థిక సహాయం

దేవరకొండ మే 23( వార్తా వేదిక సూర్య):-



శనివారం రోజు నేరడగొమ్మ మండలం టౌన్ నీరు పేద కుటుంబాలకు ఆర్ కె ఫౌండేషన్ స్వాజన్యంతో బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ గార్లు కలిసి 15,000, రూపాయల అర్థిక సహాయం అందజేశారు

అనంతరం వారి కుటుంబ పరిస్థితి నీ చూసి వారి నూతన గృహ నిర్మాణం కోసం బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 50 బస్తాలు సిమెంట్ ఇప్పించడం జరిగింది

ఈ కార్యక్రమంలో ఆర్ కె ఫౌండేషన్ చైర్మన్ రామ కృష్ణ, బి ఆర్ ఎస్ పార్టీ పిఎసిఎస్ చైర్మన్ బాలయ్య, మాజీ వైస్ ఎంపీపీ ముత్యాలమ్మ అరకంటి రాములు,నేరడగొమ్మ సర్పంచ్ పులికంటి సుధాకర్, అరెకంటి విజయ్ , చర్చి పాస్టర్ ప్రసాద్, ఆర్ కె ఫౌండేషన్ సభ్యులు ఎరగదిండ్ల రామ కృష్ణ,పొట్ట విజయ్, కరాట శ్రీనివాస్, జరుపల లింగం, గార్లపాటి శ్రీనివాస్, అరేకంటి యేసయ్య, తదితరులు పాల్గొన్నారు

# రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది



## ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నల్లగొండ బ్యూరో, మే 23 (వార్తా వేదిక సూర్య )

రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శనివారం ఆయన చిట్యాల మండల కేంద్రంలోని కృష్ణ మిల్ ధాన్యం నిల్వ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..నేడు చిట్యాల, నార్కట్‌పల్లి మండలాలకు సంబంధించిన ధాన్యం కొనుగోలుపై సమీక్ష నిర్వహించాం. నకిరేకల్, కేతేపల్లి, కట్టంగూర్ మండలాల్లో 90% ధాన్యం కొనుగోలు పూర్తి చేశాం.

నార్కట్‌పల్లి, చిట్యాల మండలాల్లో 60% ధాన్యం కొనుగోలు పూర్తి చేశాం అన్నారు. కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేశామని తెలిపారు. రామన్నపేట మండలంలో అత్యధిక ధాన్యం ఉంది. అక్కడ కూడా వేగంగా కొనుగోలు చేస్తాం అన్నారు. వర్షాలు రాకముందే కొనుగోలు పూర్తి చేస్తున్నాం. హమాలీల కొరత ఉన్నప్పటికీ వేగవంతంగా ప్రక్రియ కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం. నేడు కృష్ణ కాటన్ మిల్‌లో కూడా ధాన్యం డంపింగ్ చేస్తున్నాం. బ్రహ్మణవెల్లంల, పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి ప్రాజెక్టుల ద్వారా నీటి లభ్యతతో వరి సాగు పెరిగిందని వెల్లడించారు. కొనుగోలు చేసిన 72 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నాం.

తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తాం. రైతులకు ఇబ్బంది లేకుండా ప్రతీ గింజ కొనుగోలు చేస్తున్నాం.

రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

# వికలాంగుల ఆధ్వర్యంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకలు

నల్లగొండ బ్యూరో, మే 23 (వార్తా వేదిక సూర్య )

తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకలను వికలాంగుల ఆధ్వర్యంలో ఆనందంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుమ్ముల. మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మంత్రి సేవలను కొనియాడుతూ శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన గౌరవం ఉండాలని, సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలని ఈ వేడుక ద్వారా సందేశం ఇచ్చారు. వికలాంగులతో కలిసి నిర్వహించిన ఈ జన్మదిన వేడుక అందరికీ ఆదర్శంగా నిలిచింది, ఈ వేడుకలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దివ్యంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఐతగోని.శేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సందుపట్ల.పరమేష్, ఉమ్మడి జిల్లా నాయకులు,నల్లగొండ మండలం సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.



# నల్గొండ పట్టణంలో ఘనంగా మంత్రి జన్మదిన వేడుకలు

నల్లగొండ బ్యూరో, మే 23 (వార్తా వేదిక సూర్య )

నల్గొండ పట్టణంలో తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మంత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని ఉదయం స్థానిక ఆసుపత్రిలో రోగులకు అల్పాహారం, మదర్ తెరిసా ఆశ్రమంలో అల్పాహారం కేక్ కట్ చేశారు పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కోమటిరెడ్డి సేవా భావాన్ని గుర్తుచేస్తూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. వికలాంగుల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు, అభిమానులు మహిళా నాయకురాలు పాల్గొని ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.





## పలువురిని పరామర్శించిన ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నల్లగొండ బ్యూరో, మే 23 (వార్తా వేదిక సూర్య )

అడ్డగూడూర్ మండలం కోటమర్తి గ్రామానికి చెందిన చిప్పలపల్లి నాగయ్య అనారోగ్యం తో మృతి చెందగా వారి మృతదేహానికి ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం నకిరేకల్ మండలం కడపర్తి గ్రామానికి చెందిన ఆకుల నాగేంద్రమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## శ్రీ అంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించిన బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వద్య రమేష్

దేవరకొండ మే 23 (వార్తా వేదిక సూర్య ):-



నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం పి ఏ పల్లి మండలం లోని నక్కల్ పెంట తండ లో కొలువైన శ్రీ శ్రీ అంజనేయ ఆలయంలో కొన్ని రోజుల క్రితం తన స్వంత నిధులతో బోర్ వేయించడం జరిగింది అట్టి బోరు లో ఈ రోజు ఆంజనేయ స్వామి ఆశీషులతో ఈ రోజు బోరు లో మోటార్ బిగించి బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వద్య రమేష్ ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో బీ ఆర్ యస్ పార్టీ మాజీ గ్రామ శాఖ నాయకులు ఉప సర్పంచ్ జోహార్ లాల్, గురు స్వామి మోతిలాల్, గుడి చైర్మన్ శ్రీధర్, పెద్దలు ధర్మ నాయక్, మోతిలాల్, చందా, గణేష్, వస్త్రం, చందూ,జైత్రం, మగ్త, అంతిలాల్, పుట్టంగండి జోహార్ల లాల్,వద్దిపట్ల మాజీ సర్పంచ్ రామావత్ అమృ నాయక్, అజ్మపురం మాజీ సర్పంచ్ రామకృష్ణ. మల్లపురం మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మురళి, మల్లపురం మాజీ సర్పంచ్ వెంకటయ్య, వార్డు సభ్యులు అజయ్, గ్రామ పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు

## అల్పాహారం వితరణ

నల్లగొండ బ్యూరో, మే 23 (వార్తా వేదిక సూర్య )



రహదారులు భవనములు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదినం సందర్భంగా ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ తరుపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, జన్మదినం సందర్భంగా లైన్స్ క్లబ్ నల్గొండ వారి ఆధ్వర్యంలో ఆర్అండ్ బి ఇంజనీర్స్ కె. గణేష్ కుమార్, డి. ఈ. ఈ, ఎం. నర్సింహా రావ్, డి. ఈ. ఈ, సట్టు సైదులు, ఏ. ఈ. ఈ, ఎం. దినేష్ రెడ్డి ఏ. ఈ. ఈ, ఎం. డి. మహమూద్, ఏ. ఈ. ఈ సహకారం తో అల్పాహారం వితరణ, స్వీట్స్ పంపిణి కార్యక్రమం నిర్వహించారు.

## శ్రీ శ్రీ మైరమ్మ తల్లి నూతన ఆలయానీ దర్శించుకున్న బి.ఆర్.ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వద్య రమేష్

దేవరకొండ మే 23 (వార్తా వేదిక సూర్య ):-



పి ఏ పల్లి మండలం లోని చింతల్ తండ లోని శ్రీ నూతనంగా నిర్మించిన బంజారలా దైవం శ్రీ శ్రీ మైరమ్మ తల్లి ఆలయానికి దర్శించుకున్న బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వద్య రమేష్ ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్తా బాలు నాయక్, దాస్రూ నాయక్, శ్రీను, లక్ష్మా, ముని, రామావత్ నెహ్రూ, రామావత్ మోహన్, స్వామి, చందూ, హతిరం, తదితరులు పాల్గొన్నారు



## రెండో విడత ఇందిరమ్మ ఇళ్లకు ఆమోదం..

### గోదావరి పుష్కరాలకు రూ.1,000 కోట్లు..!

హైదరాబాద్ (వార్తా వేదిక సూర్య )

రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మొత్తం 2 లక్షల 50 వేల మంది పేద కుటుంబాల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి క్యాబినెట్ అంగీకరించింది. ప్రతి నియోజకవర్గానికి 2 వేల చొప్పున ఇళ్లను మంజూరు చేయాలని నిర్ణయించింది. అలానే గోదావరి పుష్కరాలకు రూ.1,000 కోట్లు, రాష్ట్రంలోని అన్ని జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని క్యాబినెట్ తీర్మానించింది.తెలంగాణ సమాచారం

సచివాలయంలో శనివారం భేటీ అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేబినెట్ మంత్రులు అభివృద్ధికి సంభందించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించి గోడలు, శ్లాబు దశలో నిలిచిపోయిన వాటిని కూడా పూర్తి చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. పునాదులు పూర్తయి గోడలు, శ్లాబు పడని ఇళ్లకు రూ.3 లక్షలు, గోడలు పూర్తయి శ్లాబు నిలిచిపోయిన ఇళ్లకు రూ.2 లక్షలు చొప్పున అందిస్తాం. అసంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పూర్తి చేసేందుకు నియోజకవర్గానికి 500 ఇళ్లకు చొప్పున నిధులు కేటాయిస్తూ క్యాబినెట్ తీర్మానించింది. కేబినెట్ నిర్ణయాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

తొలి విడతలో నిర్మాణం ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్లలో జూన్ రెండు నాటికి దాదాపు లక్ష ఇళ్ల గృహ ప్రవేశాలు జరుగుతాయి. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం కొఠారి గ్రామంలో కొలాం ఆదివాసీలకు ప్రభుత్వం కట్టించిన 28 ఇందిరమ్మ ఇళ్లను జూన్ 1వ తేదీన ప్రారంభించాలని నిర్ణయించాం. జూన్ 1వ తేదీన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గౌరవ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులందరం అక్కడికి వెళ్లి ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

హైదరాబాద్ మహానగరం క్యూర్ పరిధిలోని 24 నియోజకవర్గాల్లో అల్పాదాయ వర్గాల వారి కోసం (ా×+) లక్ష ఇళ్లు నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించింది.

తెలంగాణ రాష్ట్రంలో వివిధ దఫాలుగా చేసిన సర్వేల ప్రకారం 15 వేల కుటుంబాలు గుడిసెల్లో నివాసం ఉంటున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. వెంటనే ఆ కుటుంబాలన్నింటికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందించాలని రాష్ట్ర క్యాబినెట్ తీర్మానించింది. గుడిసెలు లేని ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణను నిలపాలని క్యాబినెట్ నిర్ణయించింది.

వచ్చే ఏడాది జూన్ 26 నుంచి జులై 7వ తేదీ వరకు జరగనున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి వివిధ పనులు చేపట్టేందుకు రూ.1000 కోట్ల నిధులకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో తొలి విడతగా రూ.300 కోట్లు మంజూరుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

విద్యుత్ పంపిణీ, మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న =ణూాలో చేరేందుకు తెలంగాణ డిస్కంలు తయారు చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.తెలంగాణ సమాచారం

రాష్ట్రంలోని అన్ని జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేసేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

ప్రభుత్వం పాఠశాలలతో పాటు అన్ని జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకూ ఉదయం అల్పాహారంతో పాటు పాలు అందించాలని నిర్ణయించింది.

రాష్ట్రంలోని ణజమీాలను మార్క్ ఫెడ్లో విలీనం చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ు+=×జని (తెలంగాణ రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్) హాకాలో విలినం చేయాలని క్యాబినెట్ నిర్ణయించింది.

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం భూ సేకరణ, పునరావాసం, మౌలిక వసతుల సదుపాయాల కల్పనకు రూ.587 కోట్లు కేటాయిస్తూ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

'తెలంగాణను 2030 నాటికి ప్రపంచంలోని టాప్ 5 లైఫ్ సైన్సెస్ హబ్‌లలో ఒకటిగా నిలబెట్టాలన్నది రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం. అందుకే నెక్స్ట్ జనరేషన్ లైఫ్ సైన్సెస్ పాలసీ 2026--30ని రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది. దావోస్‌లో ఈ పాలసీని లాంఛనంగా ఆవిష్కరించాం. ఈ పాలసీ ద్వారా వచ్చే ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగాలతో పాటు 25 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నాం. లైఫ్ సైన్సెస్, ఫార్మా, బయోటెక్, మెడికల్ ఇన్నోవేషన్ రంగాల్లో భారీ పెట్టుబడులకు గమ్యస్థానంగా మారుస్తాం. యువతకు పరిశోధన, తయారీ, డిజిటల్ హెల్త్, గ్లోబల్ ఇన్నోవేషన్ రంగాల్లో మంచి అవకాశాలు కల్పిస్తాం.

ఇప్పటివరకు ఎక్కువగా తయారీ మీద దృష్టి ఉంటే, ఇక నుంచి విలువైన ఇన్నోవేషన్ మీద ఎక్కువ ఫోకస్ పెడతాం. రీసెర్చ్ అండ్ డెవెలప్మెంట్ (=డణ) యూనిట్లను కూడా పరిశ్రమలుగా గుర్తించే విధంగా ఈ పాలసీలో మార్పు తీసుకొస్తున్నాం. గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు, గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్లు తెలంగాణకు రావడానికి ఈ పాలసీ ఉపయోగపడుతుంది' అని కేబినెట్ తెలిపింది.

# నాగర్‌కర్నూల్, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో గాలివాన బీభత్సం..

నాగర్‌కర్నూల్ (వార్తా వేదిక సూర్య )

ఇవాళ (శనివారం) తెలంగాణలోని నాగర్‌కర్నూల్ జిల్లాలో, ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో గాలివాన బీభత్సం సృష్టించింది. గాలితో కూడిన వర్షం అల్లకల్లోలం సృష్టించింది. గాలివాన బీభత్సం కారణంగా ఏపీలో ఇద్దరు, తెలంగాణలో ఒకరు మృత్యువాత పడ్డారు. పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు మండలం గోవిందాయిపల్లిలో పిడుగుపాటుకు ఒక గొర్రెల కాపరి మృతిచెందాడు. అచ్చంపేటలో భారీ వర్షం కారణంగా ధాన్యం తడిసిపోయింది. ఏపీలోని అనకాపల్లి జిల్లా నక్కపల్లి, పాయకరావుపేట మండలాల్లో దాదాపు అరగంటపాటు గాలి,



వాన రావడంతో చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. రమణయ్యపేట, ముకుందరాజుపేట, దోసలపాడు, చీడిక, జి.జగన్నాథపురం, గొడిచర్ల, డొంకాడ, చినదొడ్డిగల్లు గ్రామాల్లో ఇళ్లు దెబ్బతిన్నాయి. సత్యవరం గ్రామంలో కొబ్బరిచెట్లు నేలకూలి తమలపాకులు సేకరించే ఇద్దరు కూలీలు ప్రాణాలు కోల్పోయారు. ముకుందరాజుపేటలో ఇంటి రేకులు పడి ఇద్దరు మహిళలకు గాయాలయ్యాయి. గాలుల ప్రభావంతో భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది. మామిడి, అరటి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. కాకినాడ జిల్లా తుని ప్రాంతంలో భారీ ఈదురుగాలులకు తలుపులమ్మ తల్లి ఆలయ మార్గంలో కారుపై చెట్లు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో ఎవరికీ ఏమీ కాలేదు.

సంపుటి : 2 సంచిక: 4 వార్త వేదిక సూర్య
హైదరాబాద్ ఆదివారం, మే 24, 2026



# అవగాహన లేకుండా పొంగులేటి ఆరోపణలు

## రియల్ మాఫియా చేతుల్లో మంత్రి

## ఫ్యూచర్ సిటీ అక్రమాలకు అడ్డా

## అన్న దాసోజు

హైదరాబాద్,మే23(వార్త వేధిక సూర్య):
బీఆరఎస్ పార్టీ అగ్రనాయకత్వంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన అహంకారపూరిత, అవహేళన వ్యాఖ్యలపై బీఆరఎస్ సీనియర్ నాయకులు, ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ ఉద్యమ చరిత్ర గానీ, ఇక్కడి ప్రగతి ప్రస్థానం గానీ తెలియని పొంగులేటి.. ఒక బాధ్యతాయుతమైన మంత్రి పదవిలో ఉండి నిస్సిగ్గుగా, చిల్లర జ్యోతిష్యాలు చెప్పడం హాస్యాస్పదమని మండిపడ్డారు. మా పొలిటికల్ ఫ్యూచర్ గురించి మాట్లాడే నైతిక అర్హత నీకెక్కడిది పొంగులేటి అని మండిపడ్డారు. సలు నీ ఫ్యూచర్ ఏంటో నీకు తెలుసా.. త్వరలోనే వి అవినీతి లీలలన్నీ బట్టబయలై, జైలు ఊచలు లెక్కబెట్టడమే నీ ఫ్యూచర్ అని వ్యాఖ్యానించారు. వి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన తాత్కాలిక అవినీతి సామ్రాజ్యాన్ని బద్దలు కొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని అన్నారు. నువ్వు చేస్తున్న అక్రమాలు, వెనుక ఉండి నడిపిస్తున్న రియల్ ఎస్టేట్ మాఫియా దందాలకు.. నీ ఫ్యూచర్ మరో రెండేళ్లు దాటితే చర్లపల్లి జైల్లోనే ఉంటుంది. రాసి పెట్టుకో అని హెచ్చరించారు. పదేళ్లలో ఒక్క మెట్రో స్టేషన్ కూడా కట్టలేదని బీఆరఎస్‌పై విమర్శలు చేయడానికి సిగ్గుండాలని అన్నారు. అసలు కళ్ళు ఉండి చూస్తున్నావా, లేక అధికార అహంకారంతో కళ్ళు పూర్తిగా మసుకుపోయాయా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌కు అంతర్జాతీయ స్థాయి మెట్రో ప్రాజెక్టును తెచ్చి, రికార్డు సమయంలో ఫేజ్-1 పూర్తి చేసి చూపించింది నాటి కేసీఆర్ ప్రభుత్వం అని గుర్తుచేశారు. హైటెక్ సిటీ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వరకు మెట్రో ఫేజ్-2 కి సంబంధించిన అన్ని ప్రణాళికలు, రూట్ మ్యాప్‌లను సిద్ధం చేస్తే.. ఈరోజు అధికారంలోకి వచ్చిన వి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రద్దుచేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఫ్యూచర్ సిటీ కాదు.. అది 'ఫేక' సిటీ.. ల్యాండ్ మాఫియా అడ్డా అని దాసోజు శ్రవణ్ మండిపడ్డారు. ప్రపంచ దేశాలు మెచ్చేలా, ఉపాధి కల్పనే ధ్యేయంగా నాడు కేసీఆర్ తెచ్చిన గ్రీన్ ఫీల్డ్ ఫార్మా సిటీని రద్దు చేసి.. ఈరోజు 'ఫ్యూచర్ సిటీ' అనే రంగుల ప్రపంచం పేరుతో విరు చేస్తోంది ఏంటని ప్రశ్నించారు. కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం పేద ప్రజల, గిరిజనుల, రైతుల నోళ్లు కొట్టి వారి భూములను అక్రమంగా లాక్కోవడమే వి ఫ్యూచర్ సిటీ వ్యూహమా? అని నిలదీశారు. ఫ్యూచర్ సిటీ ముసుగులో వేల కోట్ల రూపాయల అవినీతికి, ల్యాండ్ పూలింగ్ స్కామ్‌లకు తెరలేపారని అన్నారు. నాదర్‌గుల్, లగచర్లలో రైతులను బెదిరించి, వారిపై దాడులు చేసి అక్రమ కేసులు బనాయించి, వారిని వేధిస్తున్న వి నిరంకుశత్వంపై ప్రజలు తిరగబడే రోజులు వచ్చాయని అన్నారు. వి భూ కబ్జాలు, వి ఊఎబుఖ పాలసీ పేరువిద ఇండస్ట్రియల్ మాఫియా దందాలన్నీ త్వరలోనే ఆధారాలతో సహా బట్టబయలు చేస్తామని హెచ్చరించారు. వి అక్రమ పాలనకు, దగాకోరు రాజకీయాలకు ఇంకో రెండేళ్లు మాత్రమే గడువు ఉందని దాసోజు శ్రవణ్ హెచ్చరించారు. ఎంత ఎంజాయ్ చేస్తావో చేసుకో, ఎంత దోస్తావో దోచుకో పొంగులేటి.. ఆ తర్వాత ప్రజల పక్షాన ప్రతి పైసా లెక్క తేలుస్తాం.. వి నుండి కక్కిస్తామని అన్నారు. మిమ్మల్ని చర్లపల్లి జైలు ఊచలు లెక్కపెట్టించడం ఖాయమని వ్యాఖ్యానించారు.

# ఫ్యూచర్ సిటీని అడ్డుకోవడం .. అక్రమాలకు అడ్డుకట్ట వేయడమే : ఎమ్మెల్సీ దేశిపతి శ్రీనివాస్

హైదరాబాద్,మే23(వార్త వేధిక సూర్య):
హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ కుప్పకూలిందని బీఆరఎస్ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అన్నారు. రెండున్నరేళ్లలో ఇండ్లు కూల్చడమే కానీ.. అభివృద్ధి చేయలేదని విమర్శించారు. ఫ్యూచర్ సిటీని అడ్డుకోవడం అంటే వి అక్రమార్క ప్రణాళికను అడ్డుకోవడమే అని అన్నారు. ఫార్మాసిటీని కొనసాగిస్తామని కోర్టుకు ఎందుకు చెప్పారని ప్రశ్నించారు. ఫార్మా సిటీ కోసం మాత్రమే రైతులు భూములు ఇచ్చారని దేశపతి శ్రీనివాస్ తెలిపారు. వి భూదందాల కోసం రైతులు భూములు ఇవ్వలేదని స్పష్టం చేశారు. ఫార్మాసిటీని రద్దు చేసిన భూములు తిరిగి ఇచ్చేస్తామని గతంలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పలేదా అని ప్రశ్నించారు. వి స్వార్థ ప్రయోజనాల కోసం ఫార్మాసిటీ భూముల్ని మళ్లిస్తారా అని మండిపడ్డారు. వి విధ్వంసాన్ని చక్కదిద్దే బాధ్యత మాపై ఉందని వ్యాఖ్యానించారు.

# రైతులకు ఆధునిక టెక్నాలజీలను అందించాలి

## డిమాండ్ ఉన్న పంటలనే రైతులు సాగు చేయాలి

## వ్యవసాయ వర్సిటీలో విత్తన వారోత్సవాలు ప్రారంభించిన మంత్రి తుమ్మల

హైదరాబాద్,మే23(వార్త వేధిక సూర్య):
భవిష్యత్ వ్యవసాయ రంగంలో కూలీల సమస్య అధికమయ్యే అవకాశం ఉన్నందున డ్రోన్స్ వినియోగం ప్రాముఖ్యతని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గుర్తు చేసారు. తదనుగుణం గా వ్యవసాయ విశ్వవిద్యాలయం రూపొందించిన డ్రోన్ ఆధారిత వివిధ వ్యవసాయ విధానాల్ని మంత్రి అభినందించారు. రాజేంద్ర నగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈరోజు పర్యటించారు. తొలుత మంత్రి గత ఏడాది స్థాపించిన సెంటర్ ఫర్ డిజిటల్ అగ్రికల్చర్, టెక్నాలజీ ని సందర్శించి ఆధునిక డ్రోన్స్ వినియోగం పై చేస్తున్న పరిశోధన ల గురించి తెలుసుకున్నారు. అదే విధంగా ఇటీవల అభివృద్ధి చేసిన రోబోటిక్స్ మరియు సెన్సర్ బేస్డ్ ప్రయోగశాలని సందర్శించి ఇప్పటికే కొన్ని రోబోలని వ్యవసాయ రంగం లో ఉపయోగించే విధంగా అభివృద్ధి చేసినందుకు వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలని మంత్రి అభినందించారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వానికి అందించిన ఉపగ్రహ ఆధారిత గణాంకాల గురించి తెలుసుకున్నారు. రాష్ట్రం లోని రైతాంగం యాజమాన్యం పరిధి లో ఉన్న మొత్తం భూమి లో సుమారు 9.3 శాతం భూమి సాగు లో లేదని ఈ సందర్భంగా మంత్రికి వివరించారు. 99 రోజుల ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక లో భాగం గా వ్యవసాయ విశ్వవిద్యాలయం తలపెట్టిన విత్తన వారోత్సవాలు కార్యక్రమాన్ని మంత్రి లాంఛనం గా ప్రారంభించి పది మంది రైతులకు వివిధ పంటలకి చెందిన నాణ్యమైన మల విత్తనాలని పంపిణీ చేశారు. విశ్వవిద్యాలయం ఈ కార్యక్రమం ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడం

చాలా అభినందనీయం అని మంత్రి అన్నారు.కొన్ని విత్తన కంపెనీల మాయ మాటలకి మోసపోకుండా రైతులు ఈ నాణ్యమైన విత్తనాలు వినియోగించి తక్కువ ఖర్చు తో అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. అదే విధంగా రైతులు మార్కెటింగ్ అవకాశాలు ఉన్న పంటలనే సాగు చేయాలని, పంట మార్పిడి విధానాలని అనుసరించాలన్నారు. 60 ఏళ్ల క్రితం ఏర్పాటు అయిన ఈ వ్యవసాయ విశ్వవిద్యాలయం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ సహా అనేక మంది మహానుభావుల తోడ్పాటు తో దేశం లో ప్రముఖ స్థానాన్ని ఆక్రమించిందని మంత్రివర్యులు అభిప్రాయపడ్డారు.గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి తోడ్పాటు తో విశ్వవిద్యాలయం ఇంకా పురోగతి సాధిస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు నిరంతరం రైతుల తో మమేకం అయి వారికి కావలసిన పరిష్కారాలు అందించా లన్నారు. అదే విధంగా ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న అనేక అదునాతన టెక్నాలజీ లని విశ్వవిద్యాలయం రైతాంగానికి అందుబాటులోకి తీసుకొని రావాలని మంత్రి విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలకి సూచించారు. సాగుకు కీలకం అయిన నాణ్యమైన విత్తనాలని రైతాంగానికి అందించాలనే ఉద్దేశం తో గత ఏడాది నుంచి ఈ విత్తన పంపిణి కార్యక్రమం చేపట్టామని వ్యవసాయ విశ్వ విద్యాలయం ఉప కులపతి అల్దాస్ జానయ్య తెలిపారు.

కార్యక్రమం లో పరిశోధన సంచాలకులు డాక్టర్ మరాఠి బలరామ్,డాక్టర్ బాలాజీ నాయక్, డాక్టర్ నీలిమ, డాక్టర్ వెంకటేశ్వర్లు,డాక్టర్ జెల్లా సత్యనారాయణ, డాక్టర్ వై.చంద్రమోహన్ శాస్త్రవేత్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కండువాలు కప్పుకుంటున్న పోలీసులు

## రాష్ట్రంలో శాంతిభద్రతలు నశించాయియి

## మధు అంత్యక్రియల్లో పాల్గొన్న జగదీశ్ రెడ్డి

సూర్యాపేట,మే24(వార్త వేధిక సూర్య):
పోలీసులు కాంగ్రెస్ కండువాలు కప్పుకొని తిరుగుతున్నారని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ధ్వజమెత్తారు. పోలీస్ స్టేషన్లు కాంగ్రెస్ పార్టీ నాయకులకు అడ్డాగా మారాయని విమర్శించారు. బీఆరఎస్ కార్యకర్త మధు అంత్యక్రియల్లో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అరాచకాలు పెరిగిపోయాయని జగదీశ్ రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు నశించాయని అన్నారు. ఇప్పటివరకు తమ జిల్లాలో ఇద్దరు కార్యకర్తలను పొట్టన బెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులకు శిక్షలు పడేంత వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. 2018లో జరిగిన బీఆరఎస్ నాయకుడి హత్య కేసులో కీలక సాక్షిగా ఉన్న మధును కాంగ్రెస్ నాయకులు అనేకసార్లు బెదిరించారని తెలిపారు. ఓ పోలీసు అధికారి స్వయంగా పిలిచి నువ్వు ఎగిరిపోతావని బెదిరించాడని పేర్కొన్నారు. ఈ హత్య పోలీసు అధికారులకు తెలిసే జరిగిందని అన్నారు. అందుకే మధును ముందే పోలీసు అధికారి హెచ్చరించారని చెప్పారు. పోలీసోళ్లు బెదిరిస్తున్నారని చెబితే జాగ్రత్తగా ఉండమని చెప్పానని.. కానీ ఏదో పంచాయతీ ఉందని పిలిచి మధును హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మా కార్యకర్తను హత్య చేసిన నిందితులను ఇప్పటివరకు అరెస్టు చేయలేదని తెలిపారు. కాంగ్రెస్ గూండాల చేతిలో దారు-ణమైన హత్యకు గురైన మా కార్యకర్త మధు కుటుంబ పోషణ బాధ్యత, పిల్లల చదువుల బాధ్యత బీఆరఎస్ పార్టీనే తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఈ కేసులో ఏ అధికారి తప్పు చేసినా మేము గమనిస్తూనే ఉంటామని తెలిపారు. మేం అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం ఆ అధికారి తప్పించుకోలేడని హెచ్చరించారు. ఇలాంటి క్రిమినల్ కేసులు పదేండ్ల తర్వాత కూడా ఓపెన్ చేసి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకున్న సందర్భాలు ఉన్నాయని తెలిపారు. తప్పు చేస్తే ఐజీ, డీజీ స్థాయి అధికారులను కూడా వదిలేది లేదని స్పష్టం చేశారు. అది దృష్టిలో పెట్టుకొని పోలీస్ అధికారులు విచారణ చేయాలని సూచించారు.

# గురుకులాల కిరాణ కొనుగోళ్లలో అవినీతి

## రేవంత్ రెడ్డికి దాసోజు శ్రవణ్ బహిరంగ లేఖ

హైదరాబాద్,మే23(వార్త వేధిక సూర్య):
గురుకులాల కిరాణ కొనుగోళ్లలో అవినీతి జరుగుతోందని బీఆరఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ తెలిపారు. జిల్లా కలెక్టర్ల వ్యవస్థను పక్కనబెట్టడం తీవ్ర అవమానకరమని ఆయన వ్యాఖ్యానించారు. ఐఏఎస్ అధికారులపై ప్రభుత్వానికి నమ్మకం లేదా అని ప్రశ్నించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి దాసోజు శ్రవణ్ బహిరంగ లేఖ రాశారు. రూ.100 కోట్ల కవిషన్ల కోమే మదు నెలల టెండర్ల విధానానికి మంగళం పాడారని దాసోజు శ్రవణ్ ఆరోపించారు. ఏడాది కాలపరిమితి టెండర్లతో ప్రభుత్వ ఖజానాకు వందల కోట్లు గండి కొట్టే ఎ-లాన్ చేశారని మండిపడ్డారు. తెలంగాణ బ్రాండ్ తాండూర్ కందిపప్పునకు మంగళం పాడి.. ఆఫ్రికా నాసిరకం పప్పులతో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రూ.165 కోట్ల టర్నోవర్ నిబంధనతో స్థానిక చిన్న వ్యాపారులు, మహిళా సంఘాల గొంతు నొక్కడమే అని వ్యాఖ్యానించారు. కేంద్రీకరణ మేలైతే ప్రైవేటు కాంట్రాక్టర్లు ఎందుకు అని ప్రశ్నించారు. మార్క్‌ఫెడ్ ద్వారా నేరుగానే కొనుగోలు చేయవచ్చు కదా అని నిలదీశారు. అధికారులకు రాబోయే కేసీఆర్ ప్రభుత్వంలో న్యాయ విచారణ తప్పదని హెచ్చరించారు.

# తొలి ఎఐ ఆధారిత ఫిర్యాదు రికార్డర్

## యాప్ రూపొందించినట్లు సజ్జన్నార్ వెల్లడి

హైదరాబాద్,మే23(వార్త వేధిక సూర్య):
దేశంలోనే తొలి ఎఐ ఆధారిత ఫిర్యాదు రికార్డర్ 'ఎఐ కాప్‌రైటర' యాప్‌ను హైదరాబాద్ సిపి సజ్జనార్ శనివారం ఆవిష్కరించారు. దీని ద్వారా 10కి పైగా భాషల్లో ఫిర్యాదులు నమోదు చేసే అవకాశం ఉందన్నారు. చెప్పిన విషయాలను వెంటనే టెక్స్ట్‌గా మార్చి అనువదించవచ్చని చెప్పారు. ఫిర్యాదు వివరాలు ఆటోమేటిక్‌గా పిడిఎఫ్ రూపంలో సేవ్ అయ్యే సదుపాయం ఉందన్నారు. వలస కార్మికులు, పర్యాటకులు, మహిళలు, వృద్ధులకు పెద్ద ఊరట లభిస్తుందని తెలిపారు. భాష న్యాయానికి అడ్డంకి కాకూడదన్న లక్ష్యంతో ఎఐను వినియోగిస్తున్నట్టు వివరించారు.

తొలుత హైదరాబాద్ పరిధిలోని 80కి పైగా పోలీస్‌స్టేషన్లలో ఈ యాప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఎఫఐఆర్ ప్రక్రియను వేగంగా, కచ్చితత్వంతో పూర్తి చేసేందుకు ఈ యాప్ దోహదపడుతుందని సజ్జనార్ పేర్కొన్నారు. బ్లూక్లౌడ్ సాఫ్టెక్ సొల్యూషన్స్ సహకారంతో యాప్ రూపకల్పన చేసినట్టు చెప్పారు.

# ఉమ్మడి పాలమరులో గాలివాన బీభత్సం

## పిడుగుపాటుకు ఒక వ్యక్తి, రెండు పశువుల మృతి

మహబూబ్ నగర్,మే24(వార్త వేధిక సూర్య):
ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో గాలి,వాన బీభత్సం సృష్టించింది. పలు ప్రాంతాల్లో చెట్లు నేల కొరగగా ,అచ్చంపేటలో పిడుగుపాటుకు రెండు పశువులు మృతి చెందాయి. నాగర్‌కర్నూలు జిల్లా తాడూరు మండలం గోవిందాయిపల్లిలో పిడుగుపాటుకు గొర్రెల కాపరి మల్లయ్య మృతి చెందారు. అచ్చంపేటలో కురిసిన భారీ వర్షానికి ధాన్యం తడిచిపోయింది. బిజినేపల్లి, తాడూరు, తెలకపల్లి మండలాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. పాలమరులో కలెక్టరేట్ వద్ద బస్ స్టాప్ షెడ్ గాలివానకు రోడ్డు విద పడింది. హబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో దాదాపు అరగంట పాటు ఈదురు గాలులతో వర్షం పడింది. బైపాస్‌లో పలుచోట్ల చెట్లు విరిగిపడ్డాయి. కార్లు ద్విచక్ర వాహనాలకు నష్టం వాటిల్లింది. వనపర్తి జిల్లాలో భారీగా ఈదురు గాలులు, గాలివాన, వడగళ్ల వర్షంతో వరికి నష్టం జరిగిందని రైతులు వాపోయారు. అచ్చంపేట మండలంలోని బుడ్డ తండాలో విషాద ఘటన చోటుచేసుకుంది. గిరిజన రైతు



మోత్యకు చెందిన రెండు పశువులు పిడుగు పడి మృతి చెందాయి. శనివారం సాయంత్రం కురిసిన అకాల వర్షం సమయంలో వ్యవసాయ పొలంలో చెట్టుకు కట్టేసి ఉన్న పశువులపై ఒక్కసారిగా పిడుగు పడటంతో అవి అక్కడికక్కడే మృతి చెందాయి. వ్యవసాయం కోసం ఇటీవలే రూ.1.10 లక్షల వ్యయంతో రెండు పశువులను కొనుగోలు చేసినట్లు రైతు తెలిపాడు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని, నష్టపరిహారం అందించి న్యాయం చేయాలని కోరాడు



# ఈ ప్రశ్నలకు పొంగులేటి సమాధానం చెప్పాలి

## ఎర్రోళ్ల శ్రీనివాస్ డిమాండ్

హైదరాబాద్, వార్త వేధిక సూర్య
అధికారంలోకి వస్తే ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని అమెరికాలో హరీశ్‌రావు ప్రకటిస్తే తెలంగాణలో కాంగ్రెస్ నేతల కూసాలు కదులుతున్నాయని మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అన్నారు. ఫ్యూచర్ సిటీ పేరు మీద కాంగ్రెస్ నేతలు తమ అవినీతి సౌధాలను పటిష్టం చేసుకునే ప్రయత్నంలో ఉన్నారని తెలిపారు. హరీశ్‌రావు వ్యాఖ్యలు దానికి గండికొడుతున్నాయన్న భయంతో ఉలిక్కి పడుతున్నారని పేర్కొన్నారు.

బీఆర్ఎస్ హయాంలో ఫార్మాసిటీ ఏర్పాటుకు సమీకరించిన భూములను అధికారం అప్పగిస్తే రద్దు చేసి రైతులకు అప్పగిస్తామని రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని ఎర్రోళ్ల శ్రీనివాస్ తెలిపారు. అధికారం చేతికి చిక్కాక ఫ్యూచర్ సిటీ పేరుతో ఫార్మా భూములను కొల్లగొట్టే ప్రయత్నాల్లో పడ్డారని అన్నారు. కాంగ్రెస్ నేతల దోపిడి కోసమే ఫ్యూచర్ సిటీ అని విమర్శించారు. ఫార్మా సిటీ కోసం సమీకరించిన భూములు ఫ్యూచర్ సిటీ ఏర్పాటు కోసం వాడుకోవడం చెల్లదు గనక హరీష్ రావు గారు దానిని రద్దు చేస్తాం అని ప్రకటించారని తెలిపారు. అధికారం పోతే మళ్లీ రాదు అని అడ్డికి పావుశేరు కింద అడ్డగోలుగా తెలంగాణను అమ్ముకుంటున్నారు .. అందిన కాడికి దోచుకుంటున్నారని మండిపడ్డారు.

ఫార్మా సిటీ ఏర్పాటు కోసం తీసుకున్న భూములు ఇతర అవసరాల నిమిత్తం వాడుకోవద్దు అన్న ప్రాథమిక సూత్రం తెలియని పొంగులేటి ఈ రాష్ట్ర మంత్రి కావడం దౌర్భాగ్యమని ఎర్రోళ్ల శ్రీనివాస్ అన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని అనుమతులు లేకుండా మైనింగ్ చేసి అడ్డగోలుగా దోచిన చరిత్ర పొంగులేటిది .. అసైన్డ్ భూములను కబ్జా చేసిన చరిత్ర పొంగులేటిది అని విమర్శించారు.

హైదరాబాద్ మెట్రో గురించి మంత్రి పొంగులేటి మాట్లాడటం హాస్యాస్పదం అని విమర్శించారు. హైదరాబాద్ మెట్రోను నిలబెట్టింది బీఆర్ఎస్ .. నిండా ముంచి అప్పులు తెలంగాణ మీద రుద్దింది కాంగ్రెస్ అని అన్నారు. ఆలూ లేదు చూలు లేదు .. కొడుకు పేరు సోమలింగం అని ఫ్యూచర్ లేని సిటీకి మెట్రో రైలు అని కాంగ్రెస్ ఊదరగొడుతుందని విమర్శించారు. రాఘవ కన్ స్ట్రక్షన్ నాది కాదు .. నాకు సంబంధం లేదు అన్న పొంగులేటికి వేల కోట్ల కాంట్రాక్టులు ఎలా వస్తున్నాయని ప్రశ్నించారు.

కాంగ్రెస్ నేతలు రాష్ట్రాన్ని కేకు ముక్కల్లా కోసి పంచుకుంటున్నారని ఎర్రోళ్ల శ్రీనివాస్ మండిపడ్డారు. మూసీని బాగుచేస్తాం, లగచర్లలో ఇండస్ట్రీ పెడతాం అని చెప్పడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని విమర్శించారు. కాంగ్రెస్ కు మళ్లీ అధికారం దక్కుతుందని పొంగులేటి పగటి కలలు కంటున్నాడని అన్నారు. కాంగ్రెస్ కు ఇదే ఆఖరి అవకాశం అని తెలిసే దోపిడీకి తెగబడ్డారని అన్నారు. అధికారం పోయాక అవినీతి, దోపిడీలకు పాల్పడిన కాంగ్రెస్ నేతలకు శ్రీకృష్ణ జన్మస్థానంలో ఊచలు లెక్కపెట్టక తప్పదని హెచ్చరించారు.అధికారం ఉందన్న అహంకారంతో పొంగులేటి మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని అన్నారు. ప్రజాగ్రహంలో కాంగ్రెస్ గల్లంతు ఖాయం .. పొంగులేటి రోజులు లెక్క పెట్టుకుంటూ మిగిలిన పదవీకాలం వెళ్లదీసుకోవాల్సిందే అని స్పష్టం చేశారు.

పొంగులేటి తెలంగాణ సమాజానికి సమాధానాలు చెప్పాల్సిన కొన్ని ప్రశ్నలు

2023 నవంబర్ 9,10 తేదీల్లో ఐటీ శాఖ ఆయన ఇంటి మీద, కార్యాలయాల మీద దాడులు చేసింది. ఖమ్మం, హైదరాబాద్‌లోని మీ నివాసం, రాఘవ ప్రైడ్ ఇన్‌ఫ్రా కార్యాలయం, మీ సోదరుడి ఇల్లు, ఇతర కార్యాలయాలతో కలిపి మొత్తం 5-6 స్థలాలలో సోదాలు జరిగాయి

2024 సెప్టెంబర్ 27న ఈడీ 16 బృందాలతో హైదరాబాద్ జూబ్లీ హిల్స్‌లోని మీ నివాసం, ఫామ్‌హౌస్ (హిమాయత్ సాగర్), రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కార్యాలయాలు (బంజారా హిల్స్) మీద దాడులు చేసి సోదాలు చేసింది. మనీ లాండరింగ్ జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. కానీ ఈడీ ఇప్పటి వరకు కేసులు పెట్టినట్లు గానీ, ఎవరినైనా అరెస్టు చేసిన దాఖలాలు గానీ లేవు. దాని వెనక మతలబు ఏంటి ?

మీ కుమారుడు పొంగులేటి హర్షరెడ్డి నడుపుతున్న రాఘవ కన్‌స్ట్రక్షన్స్ మీద జీఓ 111 నిషేధిత ప్రాంతంలో, కొత్వాల్ గూడ (శంషాబాద్), మానస హిల్స్ (రాజేంద్రనగర్) లో అక్రమ మైనింగ్, క్రషర్ యూనిట్లు నడుపుతున్నది వాస్తవమే కదా. అధికారాన్ని అడ్డుపెట్టుకుని అక్కడ దోచుకున్నది నిజం కాదా ? అది బయటపడగానే స్వయంగా ప్రభుత్వం హైడ్రా పేరుతో దానిని ధ్వంసం చేసింది వాస్తవం కాదా ?

2025 డిసెంబర్‌లో గచ్చిబౌలి/వట్టినగులపల్లి ప్రాంతంలో భూమి కబ్జా ప్రయత్నం చేయడంతో కేసు నమోదు అయింది వాస్తవం కాదా ? ఎఫ్ఐఆర్ లో రాఘవ కన్‌స్ట్రక్షన్స్ పేరు ఉన్నది వాస్తవం కాదా ? ఎక్స్‌కవేటర్లతో గోడలు కూల్చడం, బెదిరింపులు చేసింది నిజం కాదా ?

2026 మార్చిలో సతీష్ షా కుటుంబానికి చెందిన రూ.1400 కోట్ల విలువైన 27 ఎకరాల భూమి మీ కుమారుడు హర్ష రెడ్డి ప్రయత్నించింది నిజం కాదా ?

మీ కుమారుడు హర్షరెడ్డి మీద 2024లో రూ.1.7 కోట్ల విలువైన లగ్జరీ వాచీల స్మగ్లింగ్ కేసులు నమోదు అయింది నిజం కాదా ? దీనిపై హవాలా ? క్రిప్టో లావాదేవీలు నిజం కాదా ?

అధికారాన్ని అడ్డుపెట్టుకొని పొంగులేటి అక్రమాలకు పాల్పడుతూ అడ్డగోలుగా మాట్లాడుతున్నారుచివరిగా పొంగులేటికి ఒక చెప్పదల్చుకున్నాం .. అధికారం ఉంది కాబట్టి మీ అవినీతి, అక్రమాలు దాగవచ్చు . ఈ ప్రభుత్వం దాచి ఉంచవచ్చు .. కానీ రేపు అధికారం పోయాక మీ అవినీతి సామ్రాజ్యం పేకమేడలా కూలుతుందన్న సంగతి గుర్తుంచుకోవాలని హితవు పలికారు.

# పాలడుగులో అగ్నిప్రమాదం.. వరి కొయ్యలకు నిప్పు...

- మోటార్లు స్టార్టర్లు దగ్ధం రూ..లక్ష నష్టం



**మోత్కూరు, మే.23 (వార్త వేదిక సూర్య,):** మండలంలోని పాలడుగు గ్రామ పరిధిలో శుక్రవారం సాయంత్రం జరిగిన అగ్నిప్రమాదంలో మోటార్లు స్టార్టర్లు దగ్ధమయ్యాయి. గ్రామానికి చెందిన బరిగెల పుల్లయ్య, హేమలతకు చెందిన వరి పొలం సమీపంలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి వ్యవసాయ బావి వద్ద ఉన్న కరెంట్ మోటర్, స్టాటర్ పూర్తిగా దగ్ధమయ్యాయి.స్థానికుల వివరాల ప్రకారం.. సుమారు కిలోమీటర్ దూరంలో ఎవరో ఆకతాయిగా వరి కొయ్యలకు నిప్పు పెట్టడంతో గాలికి మంటలు వేగంగా వ్యాపించి పుల్లయ్య, హేమలత పొలం వరకు చేరుకున్నాయి. దీంతో వ్యవసాయ బావి వద్ద ఉన్న విద్యుత్ మోటర్, స్టాటర్ మంటల్లో పూర్తిగా ధ్వంసమయ్యాయి.ఈ ఘటనలో సుమారు రూ.1 లక్ష వరకు ఆస్తి నష్టం జరిగినట్లు బాధిత రైతులు తెలిపారు. మంటలను గమనించిన స్థానిక రైతులు, గ్రామస్తులు వెంటనే అప్రమత్తమై మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.వరి కొయ్యలకు నిప్పు పెట్టడం వల్ల తరచూ అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయని మోటర్లు స్టార్టర్లు గడ్డివాములు దగ్ధమై నష్టపోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

# ఉపాధి కూలీలకు మజ్జిగ అరటి పండ్లు పంపిణీ



**మోత్కూరు, మే 23 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల ,సినిమా టోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం మండలం లోని పనకబండ గ్రామంలో. బొటిక బావి కుంట వద్ద పని చేస్తున్న ఉపాధి కూలీలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బుషిపాక నర్సింహా ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్స్,అరటి పండ్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తిని ధర్మయ్య, గౌడ్,సింగిల్ విండో డైరెక్టర్ కారుపోతుల ముత్యాలు,మాజీ సర్పంచ్ సూధగాని పాండు,మాజీ ఉప సర్పంచ్ ముక్కముల సోమేశ్, వార్డు సభ్యులు బట్టు మత్స్య గిరి,కారుపోతుల పుష్ప, సీనియర్ నాయకులు నకిరేకంటి రామనర్సయ్య,బత్తిని గోపాల్,లోతుకుంట దేగయ్య,బత్తిని శేఖర్,బుషిపాక భూపాల్, ఒర్సు శ్రీను,కారుపోతుల చంద్రయ్య,బత్తిని తిరుమలేష్,ఒర్సు శ్రీను,వడ్డేపల్లి హరికృష్ణ యువ నాయకులు వడ్డేపల్లి పరశరాములు,కారుపోతుల రాజు,బత్తిని మహేష్,జినుకల నవీన్ తదితరులు పాల్గొన్నారు.


# ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత బండి నారాయణ స్వామికి సన్మానం



**హైదరాబాద్, మే23 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ శాసనమండలి సభ్యులు ప్రజా కవి ,గాయకుడు గోరేటి వెంకన్న ,కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత బండి నారాయణ స్వామిలకు నిజాంపేటలో సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షులు బి. వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో గోరేటి వెంకన్న తన పాట, ఆటతో ప్రజల్ని ఉత్తేజపరచి, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (143) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతి సాగర్, టియుడబ్ల్యూజే రాష్ట్ర నాయకుడు వర్దేల్లి వెంకటేశ్వర్లు,సీనియర్ జర్నలిస్ట్ నాగేంద్రచారి పాల్గొన్నారు.

# వడదెబ్బకు గురై వృద్ధుడు మృతి

**మోత్కూరు,మే 23 (వార్త వేదిక సూర్య ):** మోత్కూరు మండలం పొడిచేడు గ్రామానికి చెందిన వరికుప్పల శంకరయ్య (65) వడదెబ్బతో మృతి చెందినట్లు బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు దీటి సందీప్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శంకరయ్య కూలీ నాలీ పనులు చేసుకొని బ్రతికే వారని...గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న తీవ్రమైన ఎండలను తట్టుకోలేక శంకరయ్య అస్వస్థతకు గురయ్యారని, శనివారం ఆయన మరణించినట్లు తెలిపారు. మృతుడికి భార్య మృతిచెందగా, కుమారుడు రమేష్ ఉన్నారు. శంకరయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా సహాయం అందించాలని సందీప్ కోరారు.



# కళ కోసం కాదు.. ప్రజల కోసమే..

**▸▸ మోటకొండూరులో తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ!**

**మోటకొండూరు, మే 23 (వార్త వేదిక సూర్య ):-** "కళ కళ కోసం కాదు.. కల ప్రజల కోసమే" అనే నినాదంతో ప్రజా చైతన్యమే లక్ష్యంగా పనిచేస్తున్న తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర నాల్గవ మహాసభల పోస్టర్‌ను శనివారం మోటకొండూరు మండల కేంద్రంలో ఘనంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా మే 25, 26 తేదీల్లో హైదరాబాద్ నగరంలో జరగనున్న రాష్ట్ర నాల్గవ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజానాట్యమండలి కార్యవర్గ సభ్యులు జీవికలపల్లి పాండు పాల్గొని ప్రసంగించారు. ప్రజల నుండి పుట్టిన కళను



తిరిగి ప్రజల ప్రయోజనాల కోసమే ప్రదర్శించాలనే బలమైన సంకల్పంతో 1943 మే 25న బొంబాయి నగరంలో ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్ ఆవిర్భవించిందని ఆయన గుర్తుచేశారు. ఒకవైపు ప్రపంచాన్ని నాజీయిజం, యుద్ధ మేఘాలు కమ్మేస్తుండగా.. మరోవైపు భారతదేశంలో తెల్లదొరల ఆగడాలు, కరువు కాటకాలు ప్రజలను పట్టిపీడిస్తున్న విపత్కర సమయంలో ఐపీటీఏ జన్మించిందన్నారు. భారత స్వాతంత్ర పోరాటంలో ప్రజలను చైతన్యపరచడంలో ఈ సంస్థ అగ్రగామిగా నిలిచిందని కొనియాడారు. 1940వ దశాబ్దంలో ప్రారంభమైన ఈ సాంస్కృతిక ఉద్యమం.. భారతీయ సినిమా రంగాన్ని కేవలం వినోద సాధనంగానే కాకుండా సామాజిక చైతన్య సాధనంగా మార్చడంలో కీలక పాత్ర పోషించిందని వివరించారు. ఈ సుదీర్ఘ పోరాట స్ఫూర్తితోనే ఇప్పుడు తెలంగాణ ప్రజానాట్యమండలి ముందుకు సాగుతోందని, హైదరాబాద్ మహాసభలను అందరూ జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మోటకొండూరు ప్రజానాట్యమండలి మండల నాయకులు బీరకాయల ఈశ్వర్, దామర లక్ష్మి, సునీల్ కుమార్, బోలగాని అశోక్, బీరకాయల మధు, ఎండి హాజీ మస్తాన్, ఎండి గుంశీ తదితరులు పాల్గొన్నారు.

# బీర్ల అయిలయ్య ఆధ్వర్యంలో ఘనంగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**యాదగిరిగుట్ట మే 23 ( వార్త వేదిక సూర్య ) :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా యాదగిరిగుట్టలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మున్సిపల్ మహిళా కార్మికులకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎల్లప్పుడూ పేదలకు అండగా నిలుస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకుడిగా గుర్తింపు పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు



మరియు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# నాగయ్య మృతదేహానికి ఎమ్మెల్యేల నివాళులు

**మోత్కూరు, (అడ్డగూడూరు) మే 23 (వార్త వేదిక సూర్య ):** మండలంలోని కోటమర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిప్పలపల్లి నాగయ్య శనివారం ఆకాల మృతి చెందారు. ఆయన ఆకాల పట్ల తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్, ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సంతాపం వ్యక్తం చేశారు. శనివారం ఆయన మృతదేహానికి ఎమ్మెల్యేలు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులం పరామర్శించి, అధైర్యపడవద్దని తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మల గోటి జోజి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి టీపీసీసీ రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి , జిల్లా నాయకులు పాశం సత్యనారాయణ, మార్క కమిటీ డైరెక్టర్లు చిత్తలూరి సోమన్న, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పాలనలో అక్రమ అరెస్టులు..

**- సీఎం రాకతో యాదాద్రి పరిరక్షణ కమిటీ సభ్యులు**

**- బిఆర్ఎస్ నాయకుల అరెస్ట్**

**యాదగిరిగుట్ట మే 23 (వార్త వేదిక సూర్య ) :** యాదగిరిగుట్ట అభివృద్ధి కార్యక్రమశీ లో భాగంగా శనివారం యాదగిరిగుట్టకు రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి రాక సందర్భంగా యాదాద్రి పరిరక్షణ కమిటీ సభ్యులను, అటు బిఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్ట్ చేయడం చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ యాదగిరిగుట్ట నిరుద్యోగ ఉపాధి కోసం కొండపైన అవినీతి నిర్మూలనా కోసం దోపిడి వ్యవస్థకు వ్యతిరేకంగా నిస్వార్థంతో పోరాడుతున్నటువంటి మమ్మల్ని ముందస్తు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ని కలిసి మా గోడు విన్నవించుకుందామంటే ఈ విధంగా అరెస్ట్ చేయడం బాధాకరం. దేవస్థానం కొన్ని కోట్లు నష్టపోతున్న కూడా పెట్టుబడిదారీ వ్యవస్థకు ఈ ప్రభుత్వం మద్దతు పలకడం సిగ్గుచేటు. తక్షణం కొండపైన వర్తక సంఘాన్ని రద్దుచేసి దుకాణాలను టెండర్ ప్రక్రియ ద్వారా స్థానికులకు వచ్చే విధంగా చేయాలని కోరుతున్నాం అని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ యాదగిరి గుట్టకు సీఎం రాకతో ముందుగా బిఆర్ఎస్ నాయకులను అక్రమ అరెస్టులతో ఇబ్బందులు పెడుతున్నారు. ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో ఎందుకు అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. పోలీసులుఅరెస్ట్ చేసిన వారి లో కాటబత్తిని ఆంజనేయులు, పల్లపు బాలయ్య, గ్యాదపాక బాల




నరసయ్య, కల్వకొలను సతీష్, మాటూరు బాలయ్య, కర్రె ప్రవీణ్, బుగ్గా ఆంజనేయులు, బండి వాసు, బండి అనిల్, ముక్కెర్ల వెంకటేష్, నరసింహ, మిరియాల కృష్ణ, గోపగాని ప్రసాద్, కర్రె శ్యామ్, మందోజు నరేష్, కొన్నె సంజీవ, దొమ్మాట ప్రభాకర్, గుండు కుమార్, సుధాగాని శివ, పల్లపు రవి, వాల్మీకి అజయ్ , ఆవుల రాజు, కౌన్సిలర్ పేరబోయిన సత్యనారాయణ, పా పట్ల నరహరి, ఆరే శ్రీధర్, బీర్ల మహేష్, బాబురావు తదితరులు ఉన్నారు.

# 25 నుండి 30 వరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికల కార్యక్రమాలు

- ఏపీఎం సంతోష్ కుమార్



**మహేశ్వరం మే 23 వార్త వేదిక సూర్య:** మహేశ్వరం మండల కేంద్రంలోని ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు భాగంగా మహేశ్వరం మండలం ఏపీఎం సంతోష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం సీఈఓ ఎస్ ఇ ఆర్ పి, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మహేశ్వరం మండలంలోని ఈనెల 25 నుండి 30 వరకు ఆరు రోజులపాటు మహిళా వార్షికోత్సవాలు జరుపుకోవడం జరుగుతుంది, ఈ సందర్భంగా వార్షికోత్సవ వివరాలు 25న సౌర విద్యుత్ ప్లాంట్ల ప్రారంభోత్సవం, ఆర్టీసీ బస్సులో ప్రారంభం, పోషకాహార అవగాహన కార్యక్రమాలు, ఎస్ హెచ్ జి, వివో ప్రత్యేక సాధారణ సమావేశాలు, ఉత్తమ ఎస్ హెచ్ జి, వివో లకు సత్కారం, 26వ తేదీన సామాజిక సమీకరణ కార్యక్రమాలు మిగిలిన అరులైన మహిళలు వృద్ధులు వికలాంగులకు గుర్తింపు, కొత్త ఎస్ హెచ్ జి లో ఏర్పాటు, బాలికల ఎస్ హెచ్ జి లో ఏర్పాట్లు, స్నేహ పిల్లల పార్లమెంట్ నిర్వహణ, 27 నుంచి 28 వరకు లోన్ మేళా, జీవన ఉపాధి యూనిట్ల ప్రారంభం, ఎస్ హెచ్ జి లకు రుణాలు మంజూరు కోళ్ల పంపిణీ, బ్యాంకు లీకేజీలు, స్వయం ఉపాధి కార్యక్రమాలు, గోధుమలు షెడ్డు మెట్లు తేనెటీగల యూనిట్లో ప్రారంభం, 30వ తేదీన మహిళల భద్రత మౌలిక సదుపాయాలప్రారంభోత్సవం, జిల్లా సమైక్య భవనాల ప్రారంభ, మహిళల ఆరోగ్య పరీక్షలు, పివోఎస్ హెచ్ చట్టంపై అవగాహన, మహిళల భద్రత కార్యక్రమాలు శారీ పంపిణీ కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని మహేశ్వరం మండలం ఏపీఎం సంతోష్ కుమార్ తెలియజేశారు,

# రాజన్నగూడెం రోడ్డు పూర్తి చేయాలని ఏఐఎస్ఎఫ్ రాస్తారోకో

**మోత్కూరు, మే 23 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని పనకబండ చౌరస్తా నుంచి రాజన్నగూడెం వరకు అసంపూర్తిగా నిలిచిపోయిన రోడ్డు పనులు పూర్తిచేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల శాంతి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక మోత్కూరుబి భువనగిరి ప్రధాన రహదారిపై ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బైఠాయించి , రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతి కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో ఈ రోడ్డు పనులకు 5.80(5 కోట్ల 80 లక్షలు) నిధులు మంజూరైనప్పటికీ మూడేళ్ల నుంచి ఈ రహదారి పనులు అసలు పూర్తిగా నిలిచిపోవడంతో ప్రజలు వాహనాదారులు విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గుంతలు గుంతలుగా మారి జరుగుతున్న పనుల దృష్ట్యా 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ మోత్కూరు మున్సిపాలిటీని దత్తత తీసుకుంటానని హామీ ఇచ్చి అమలు చేయటంలో పూర్తిగా విఫలమైయ్యారని ఆరోపించారు. సుమారు 3 కి.మీ దూరంలో ఉన్న ఈ రోడ్డు మరమ్మతులను తక్షణమే ఎమ్మెల్యే ఎంపీ చొరవ చూపి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మున్సిపల్ పరిధిలోని రాజన్న గూడెం స్టేజి వద్ద అన్ని ఆర్టీసీ బస్సులను ఆపాలని కోరారు. జిల్లా నాయకులు జిట్ట గౌతమ్ మాట్లాడుతూ నెల రోజులలో ఈ రోడ్డు




పనులను పూర్తి చేయకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు చిప్పలపల్లి నవీన్, సుద్ది కరుణాకర్, రవి, మహాబీర్, కొంగరి నవదీప్ తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి వార్త వేదిక సూర్య యాదాద్రి భువనగిరి
సంపుటి : 2 సంచిక : 4 ఆదివారం, మే 24, 2026

# మోత్కూరులో కోతుల పట్టివేత



**మోత్కూరు, మే 23 ( వార్త వేదిక సూర్య ):** మోత్కూరుమున్సిపాలిటీలో కోతులతో ప్రజలు,వ్యాపారులు, రైతులు, గృహిణులు,విద్యార్థులు, మహిళలు, వృద్ధులు,చిన్నారులు తమ నిత్య జీవితంలో ప్రతిరోజు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో ఏ వార్డులో కౌన్సిలర్లు ప్రచారానికి వెళ్ళితే ఆయా కాలనీ ప్రజలు కోతుల బాధ తీర్చండి మహా ప్రభో..అంటూ వచ్చిన ప్రతి అభ్యర్థులకు,అధికారులకు,ఎమ్మెల్యే, ఎంపీ ఇలా ప్రతి ఒక్కరికీ విన్నవించారు. కానీ కోతుల నియంత్రణ లో ఎవ్వరు కూడా ఏమి చేయలేకపోయారు. ఇటీవల పలు పార్టీల , వినియోగదారుల సంఘాల ,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు స్వయంగా కలెక్టర్ ని కలిసి విన్నవించారు. స్పందించిన కలెక్టర్ మున్సిపల్ కమీషనర్ ని ఆదేశించడంతో మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం మేరకు మున్సిపల్ జనరల్ ఫండ్ నిధులు రూ.3 లక్షల తో (ఒక్కో కోతికి రూ.600 చొప్పున) తొలి విడతగా నూతన మున్సిపల్ పాలకవర్గం ఒక అడుగు ముందుకు వేసి శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కోతుల పట్టె కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, కమీషనర్ కె.సతీష్ కుమార్,ఆయా వార్డుల కౌన్సిలర్ల సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ స్వప్న సోమనర్సయ్య మాట్లాడుతూ మోత్కూరులో మనుషుల జనాభా కంటే కోతుల జనాభా అధికం అవుతోందోనని ప్రజల కోరిక మేరకు కోతుల నియంత్రణకై శ్రీకారం చుట్టామని తెలిపారు. మున్సిపాలిటీ లోని 12 వార్డులలో కోతులు పట్టించనున్నట్లు కమిషనర్ తెలిపారు. కోతులు పట్టే కార్యక్రమాన్ని మున్సిపల్ పాలకవర్గం చేపట్టడంతో ఆయా కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పరీక్ష ఏదైనా ఫలితాలలో అక్షర ముందంజ



**మోత్కూరు మే 23 (వార్త వేదిక సూర్య):** పాలీసెట్(పాలిటెక్నిక్) - 2026 అక్షర విద్యార్థిని బి భానుష్క స్టేట్ 195 ర్యాంక్ సాధించిందని అక్షర ఉన్నత పాఠశాల డైరెక్టర్లు ఎం.రాజిరెడ్డి శివాని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రతి పరీక్షలో స్టేట్ ర్యాంకులు సాధిస్తూ మోత్కూరు ప్రాంతానికి మంచి గుర్తింపు తెస్తున్నారని పేర్కొన్నారు. స్టేట్ ర్యాంక్ సాధించిన భానుష్క ను డైరెక్టర్లలతో పాటు పాఠశాల ఉపాధ్యాయుల బృందం అభినందించారు.

# ఉత్తరాది చెరువు కట్ట కంప చెట్లు తొలగించిన కౌన్సిలర్

**- రైతులు అడగకున్నా.. సమస్యను పరిష్కరించిన కౌన్సిలర్**

**కౌన్సిలర్ పనితీరుపై పలువురు ప్రశంసలు**



**మోత్కూరు, మే 23 ( వార్త వేదిక సూర్య ):** ఎన్నో ఏళ్లు నుంచి ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులను అడిగితే సైతం..పనులు చేయని ప్రజాప్రతినిధులు ఉండగా మోత్కూరు మున్సిపాలిటీలో ఓ కౌన్సిలర్ ఎవ్వరూ అడగకుండానే..తానే సమస్యను గుర్తించి ఆ సమస్యను పరిష్కరించారు. దీంతో రైతులు, ప్రజలు శభాష్ కౌన్సిలర్ సాబ్ అంటున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు కౌన్సిలర్ మున్సిపల్ పరిధిలోని జామచెట్లబావి వద్ద ఉత్తరాది చెరువు కట్టపై ఎన్నో ఏళ్లుగా కంపచెట్లు విపరీతంగా పెరగడంతో ఈ కట్ట మీదుగా తమ పొలాలకు వెళ్లే రైతులు ,కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల స్థానిక కౌన్సిలర్ బీసు శ్రీకాంత్ గౌడ్ ఆ కట్ట మీదుగా బైక్ పై వెళ్లగా ప్రతి నిత్యం రైతులు పడుతున్న ఇబ్బందులు గుర్తించారు.తనను ఎవ్వరూ అడగకున్నా తక్షణమే స్పందించి శనివారం జేసీబీ సహాయంతో చెరువుకట్టపై ఇరువైపులా కంపచెట్లను తొలగించడంతో రైతులు కౌన్సిలర్ శ్రీకాంత్ కు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న వానాకాలంలో ఈ కట్టకు ఇరువైపులా ఈత,ఖర్జూర మొక్కలతో పాటు పూల మొక్కలు పెంపకం చేపట్టి,మహిళలు బతుకమ్మ పండుగలకు ఇబ్బందులు పడకుండా త్వరలోనే బతుకమ్మ ఘాట్ నిర్మాణం సైతం చేపట్టి మహిళలకు సౌకర్యం కల్పిస్తామని కౌన్సిలర్ శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

# రైతుల కష్టాలు ఎన్నడూ తీరేనో కనికరించని కాంగ్రెస్ ప్రభుత్వం

**- తెలంగాణ క్రాంతిదళ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పృథ్వీరాజ్.**

**వలిగొండ మే 23 (వార్తా వేదిక సూర్య ) :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని ఎదుల్లగూడెం, అరూరు, మరియు వేములకొండ గ్రామాల ప్రభుత్వం వద్ల కొనుగోలు కేంద్రాలను ప్రత్యక్షంగా సందర్శించి రైతులు వారు పడుతున్న బాధలు వారితో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా పృథ్వీరాజ్ మాట్లాడుతూ నెత్తి పైన గడ్డిమోపులు జేబులో వడ్లగింజలు మరియు కళ్ళం నిండా గింజలు ఉన్న రైతన్న నీ పళ్ళెం నిండా మెతుకు లేదో రైతన్న అనే సాహిత్యం ఇప్పటికీ ఉందని రైతులు తమ పంటను అమ్ముకోవడానికి అరిగోసలు పడుతున్నారని సకాలంలో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకపోవడం వలన రైతులు అప్పుల పాలు అవుతున్నారని మరియు తరుగు పేరుతో రైతులను క్వింటాలుకు 4 ,5 కిలోలు దోచుకుంట ఎన్న ప్రభుత్వం చోద్యం చూస్తోందని రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేయలేని ఈ చేతగాని దద్దమ్మ ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ఒక వారం రోజుల లోపల రైతుల పూర్తి ధాన్యం యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని లేకుంటే పెద్ద ఎత్తున్న రైతులను సమీకరించి ప్రభుత్వం ను స్తంభింప చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో దాసరి శ్రీనివాస్ సనత్ జయ సూర్య ఇన్జమూరి రాము జక్కల మత్స్యగిరి కొత్త నరసింహ దుర్గం శంకర్ మనోహర్ కూకుట్ల లింగస్వామి వెంకట్ రెడ్డి గజ్జి ఐలయ్య ప్రశాంత్ పోలేబోయిన మమత లింగస్వామి శ్రీనాథ్ చెగురి వంశీరాజ్ సారగండ్ల మచ్చగిరి పెద్ద ఎత్తున పలు గ్రామాల రైతులు రైతు కూలీలు పాల్గొన్నారు.



# మంత్రి వాకిటి శ్రీహరిని కలిసిన దివ్యాంగుల ఫోరం ప్రతినిధులు

**వలిగొండ: మే 23 (వార్తా వేదిక సూర్య )** తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడలు మరియు యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ని దివ్యాంగుల ప్రతినిధులు విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం సభ్యులు కలిసి దివ్యాంగుల సమస్యలు, సంక్షేమ పథకాలు మరియు ప్రభుత్వ హామీల అమలుపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దివ్యాంగులు విద్య, ఉపాధి, పెన్షన్లు, స్వయం ఉపాధి అవకాశాలు, హాస్టల్ మరియు రవాణా సౌకర్యాలు వంటి అంశాలపై మంత్రిగారితో చర్చించారు. రాష్ట్రంలో



దివ్యాంగుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. మంత్రి స్పందిస్తూ దివ్యాంగుల సంక్షేమం పట్ల ప్రభుత్వం సానుకూల దృక్పథంతో పనిచేస్తోందని, వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మేనిఫెస్టో చైర్మన్ చెరుకు నాగభూషణ్. వీరభద్రయ్య యాదవ్. విశ్వవిద్యాలయాల దివ్యాంగుల పోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ అశోక్ ఉపాధ్యక్షుడు మారవేణి చంద్రశేఖర్ యాదవ్ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు దానమ్మ. సహాయ కార్యదర్శి మోదాల సైదులు యాదవ్ . సహాయ కార్యదర్శి వేణు గౌడ్ సహాయ కార్యదర్శి గుండ్లపల్లి నాగేశ్వర్ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మదర్ డైరీ సహకారంతో పశుగ్రాసకి ఉచిత జొన్నల పంపిణీ

**మోత్కూరు, మే 23 ( వార్త వేదిక సూర్య):** మండలంలోని పాలడుగు గ్రామ శివ శంకర్ పాల ఉత్పత్తిదారుల సంఘం (మదర్ డైరీ. ) ఆధ్వర్యంలో శనివారం పాడి రైతులకు ఉచిత జొన్నలు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఆ సంఘం చైర్మెన్ ఎడ్ల భగవంత్ మాట్లాడుతూ,గత 6 నెలల నుండి పెండింగ్ లో ఉన్న రైతుల బకాయి బిల్లులను ఎన్ డి.డి.బి.( నేషనల్ డెయిరీ డెవలప్మెంట్ బోర్డు) వారి సహకారంతో బిల్లులను చెల్లిస్తూ,పాడి రైతుల అభివృద్ధి కొరకు బిజినెస్ ఒప్పందాలు జరిగాయని,అందులో భాగంగానే ఈ నెలలో 7 బకాయి బిల్లులను చెల్లించి,మిగతా రావాల్సిన బిల్లులు ఈ నెల చివరి వరకు చెల్లిస్తారని అన్నారు. పాల ఉత్పత్తిలో రైతులను బలోపేతం చేయుటకు గేదె పాల కిలో వెన్నకు 806నుండి 836 రూపాయలకు,ఆవు పాల ఘన పదార్థాలకు 303 నుండి 313 రూపాయలకు పెంచినట్లు తెలిపారు. ఈ లెక్క ప్రకారం పాతరేట్లకు లీటర్ పాలకు 1.50 పైసలు పెంచామని,రానున్న రోజుల్లో డెయిరీ రైతుల ఎదుగుదల కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకు ఒక గేదెను మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా రైతుకు అందజేయుటకు ప్రతిపాదనలు సిద్ధం



చేసిందన్నారు. పాలడుగు రైతులందరూ మదర్ డైరీలో పాలు పోసి తాము,తమ సంస్థ అభ్యున్నతికి పాటు పడాలని కోరారు.. ఈ కార్యక్రమంలో పాల ఉత్పత్తి దారుల సంఘ డైరెక్టర్లు ముప్పిడి శ్రీను,చెలగోల్ల మత్స్య గిరి,మర్రిపెల్లి యాదయ్య, బరిగెల శేఖర్,దుడ్డు వెంకన్న, ముక్కామల శ్రీశైలం, ముక్కాల రాములు,కొంగరి బాలరాజు,మర్రిపెల్లి లక్ష్మమ్మ, సంఘ సెక్రటరీ ఉప్పేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరాధన ఉత్సవాలకు బయలుదేరిన స్వర్ణకారులు




**మోత్కూరు, మే 23 ( వార్త వేదిక సూర్య ):** శ్రీ మద్విరాజ్ పోతులూరి వీరబ్రహ్మం ఆరాధన ఉత్సవాల దైవదర్శనం కొరకై శనివారం మండల స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో ఏపీ లోని కడప జిల్లా మైదుకూరు గ్రామంలో ఉన్నటువంటి బ్రహ్మంగారి మఠం యాత్రకు స్వర్ణకారులు బయలుదేరారు ఈ కార్యక్రమంలో స్వర్ణకారుల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు అక్కినపల్లి వెంకటాచారి, మోత్కూర్ జయప్రసాద్, కోశాధికారి మోత్కూర్ జగన్, స్థానిక నాయకులు సజ్జనం నాగభూషణం,నర్సింహ్మాచారి, మనోహర్, చేపూరి అనిల్,శంకర్ ఆంజనేయులు,నవీన్ మోహనాచారి ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకలు



**మోత్కూరు, మే 23 ( వార్త వేదిక సూర్య):** రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం మోత్కూరులో పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గుండగోని రామచంద్రుగౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్నసోమనర్సయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహ్మారెడ్డి, కౌన్సిలర్ కారుపోతుల వెంకన్న గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మహ్మద్ సమీర్, మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ముద్దం జయశ్రీ, ముశిపట్ల సర్పంచ్ పైళ్ల నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ తండ సత్తయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ బోల్లేపల్లి వెంకటయ్య, పట్టణ కాంగ్రెస్ నాయకులు బద్దం నాగార్జున రెడ్డి, అర్ధ ప్రతాప్ రెడ్డి, ఎడ్ల శ్రీనివాస్, మెంట నగేష్, సుంకిశాల అనిల్, పాలోజు శేఖరాచారి, గడ్డం లక్ష్మయ్య, వంగరి రాములు తదితరులు పాల్గొన్నారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**